


2

## మేలుకో మిత్రమా..

విక్రమ్ ల్యాండర్‌తో కమ్యూనికేషన్‌కు ఇస్రో ప్రయత్నం

ఇంకా ఎలాంటి సంకేతాలు రావడం లేదు : ఇస్రో


# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
23-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 234
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


భాద్రపద మాసం, శనివారం, తిథి : అష్టమి మ.12.18 వరకు, నక్షత్రం: మూల, మ:02.56 వరకు, వర్జ్యం: తె.12.02-01.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.08-10.38 వరకు



## 70 స్థానాలపై స్పష్టత..!

అభ్యర్థుల జాబితాపై కసరత్తు పూర్తి!!

త్వరలోనే అధిష్టానానికి తొలి జాబితా..!

ఢిల్లీలో ముగిసిన తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ సమావేశం

ఆశావహుల్లో నెలకొన్న సందడి..

40 చోట్ల ఏకాభిప్రాయంతో ఒక్కో పేరు..

మరో 30 స్థానాలకు రెండేసి పేర్లు

మిగతా 50 స్థానాల ఖరారుపై

మరోమారు భేటీకి నిర్ణయం

కమిటీకి సిఫార్సు చేసుకునే పనిలో నిమగ్నం

**న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబర్22 (మనం న్యూస్) :**

కాంగ్రెస్ పార్టీలో అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కి వస్తోంది. అభ్యర్థుల ఎంపికపై కొన్నిరోజులుగా కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ.. భిన్నాభిప్రాయాలు, విభిన్న వాదనల మధ్య 70 నియోజకవర్గాలకు సంబంధించి వడపోతను పూర్తి చేసినట్టు తెలిసింది. ఇందులో నలభైకి పైగా సీట్లకు ఒక్కో అభ్యర్థి పేరును, మరో 30 సీట్లకు ఇద్దరి పేర్ల చొప్పున ఫైనల్ చేసినట్టు సమాచారం. ఇద్దరేసి పేర్లను ఎంపిక చేసిన నియోజకవర్గాలకు సంబంధించిన సర్వేల ఆధారంగా అభ్యర్థిని ఖరారు చేసే అధికారాన్ని పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి అప్పగించినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. మిగతా స్థానాల్లోనూ సర్వేల ప్రకారం పరిశీలన జరిపి షార్ట్ లిస్ట్ చేయడం కొలిక్కి వచ్చిందని అంటున్నాయి.

నిర్ణయాధికారం కేంద్ర కమిటీకే.. అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన ఢిల్లీలో వరుసగా రెండోరోజూ నేతల భేటీ జరిగింది. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ..మిగతా 2లో

### రేవంత్‌ను కలసిన రేఖానాయక్, వేముల వీరేశం

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నేపథ్యంలో ఢిల్లీలోనే తిష్టవేసిన ఆశావహులు ఏఐసీసీ, పీసీసీ నేతల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం ఉదయం రేవంత్‌తో భేటీ అయ్యారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా రేవంత్‌ను కలిశారు. మరోవైపు వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఢిల్లీకి వచ్చారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఢిల్లీలోనే ఉండటంతో షర్మిల పర్యటనపై ఆసక్తి నెలకొంది.



## ఇది సాధారణ చట్టం కాదు..

ప్రజలు బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది

మెజారిటీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి

మహిళా బిల్లే ఇందుకు సాక్ష్యం

నూతన ప్రజాస్వామ్య నిబద్ధతకు నిదర్శనమిది

బిల్లు ధన్యవాద సభలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇది సాధారణ చట్టం కాదని.. నవ భారత నిర్మాణ ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కేంద్రంలో సంపూర్ణ మెజారిటీతో కూడిన బలమైన ప్రభుత్వం ఉండడం వల్లనే దాదాపు 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లు ఆమోదం పొందిందన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో శుక్రవారం 'బిజెపి మహిళా మోర్చా' సత్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మహిళా నేతలకు వినమ్ర పూర్వకంగా నమస్కరించారు. మహిళలకు రిజర్వేషన్ల ఈ అంశం దాదాపు మూడు దశాబ్దాలుగా నానుతూ వచ్చింది. గత పాలకులకు ..మిగతా 11లో



### మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయొచ్చు..!

ఇది సంక్లిష్టమైన విషయం కాదు

11

బిల్లు అమలుకు ఇంకా పదేళ్ల పట్టొచ్చు..!

జనగణన, డీలిమిటేషన్‌తో ముడిపెట్టింది

ఇది అమలవుతుందో లేదో ఎవరికీ తెలియదు

రాహుల్ గాంధీ



### పొత్తు కుదిరింది..

ఎన్డీయే కూటమిలో జేడీఎస్..

జేడీఎస్ ఎన్డీయేలో భాగస్వామి కావాలి

11

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ!

అమిత్ షా, జేపీ నడ్డాలతో కుమారస్వామి భేటీ

'న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా' విజన్‌ను మరింత బలోపేతం చేస్తుంది



### ఉదయనిధికి సుప్రీం షాక్

సనాతన ధర్మంపై వ్యాఖ్యలు..

ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం నోటీసులు

11

### మహా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి

శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు

11

### మంచిమాట

వాళ్లేమనుకుంటారో,
వీళ్ళేమనుకుంటారో,
అనుకుంటూ పోతే సగం
జీవితం అయిపోతుంది. అసలు
నువ్వేమనుకుంటున్నావో అది
నువ్వు మొదలు పెట్టు కనీసం
ఎదో ఒక్కటన్నా అవుతుంది.

శుభోదయం

### ఒక్కటైన ఆశావహులు..

## సర్దుబాట్లు సక్సెస్

ప్రగతి భవన్‌లో ఆ ఇద్దరూ ఒక్కటయ్యారు

విపక్ష పార్టీల ఆశలు తలకిందులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం, రాజయ్య చెట్టాపట్టాల్

ఫలిస్తున్న బీఆర్ఎస్ సమన్వయ వ్యూహం

మంత్రి కేటీఆర్‌తో కడియం, రాజయ్య భేటీ



వివరాలు..4లో

## కమలంలో కలకలం!

బీజేపీ ముఖ్యనేతలు పలువురు పార్టీ వీడొచ్చంటూ ప్రచారం

తమకు తగిన ప్రాధాన్యం, గుర్తింపు దక్కడం లేదంటూ కినుక

ఇటీవల వివేక్ వెంకటస్వామి నివాసంలో భేటీ అయిన అసంతృప్త నేతలు

పార్టీ అధిష్టానం, పలువురు అగ్రనేతల తీరు, ఇతర అంశాలపై చర్చ

వీరిని బుజ్జగించే బాధ్యతలు ప్రకాశ్ జవదేకర్‌కు అప్పగించిన నాయకత్వం



2



## బీఆర్ఎస్‌లో ఏపూరి గానం

త్వరలో పార్టీలోకి ప్రజాగాయకుడు సోమన్న

మంత్రి కేటీఆర్‌తో భేటీ

గులాబీ గూటికి చేరుతున్నట్టు ఏపూరి ప్రకటన

తెలంగాణకు పర్యాయపదం కేసీఆరేనని స్పష్టీకరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** ఏపూరి సోమన్న.. తెలంగాణలో పరిచయం అక్కరలేని ప్రజాగాయకుడు. నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ఏపూరి అటు రాజకీయాల్లో.. ఇటు సాంస్కృతిక కళారంగాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. రాజకీయాల్లో వైఎస్‌ఆర్టీపీ నాయకురాలు వైఎస్ షర్మిలకు కుడిభుజంగా వ్యవహరించారు. తెలంగాణ ప్రాంతాల్లో ఆమె రాజకీయాలు చేయటానికి మార్గదర్శనం చేసిన వారిలో ఒకరిగా ఉన్నారు. అంతకుముందు రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతోనూ కొంతకాలం ప్రయాణించారు. తెలంగాణ ఉద్యమంలో గళగర్జన చేసిన కళాకారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఉద్యమంలో, ఉద్యమానంతర సమయంలోనూ తెలంగాణ అంతటా నాలుగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ప్రజాకళాకారుడిగా తనదైన ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఏపూరి తన పంథాను మార్చుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ వాతావరణంలో గుంపులు.. గ్రూపులతో ..మిగతా 2లో

## సమ్మె విరమించండి..



సమస్యలుంటే పరిష్కరిస్తాం

మానవీయ ప్రభుత్వానికి మద్దతివ్వండి

కేంద్రం పరిధిలోని అంశాలను రాష్ట్రానికి ముడిపెట్టొద్దు

సమస్యలు తీర్చాలని కేంద్రానికి లేఖ

2

రాష్ట్రం పరిధిలోని అన్ని సమస్యలను పరిష్కరించాం

అంగన్వాడీలకు మంత్రి సత్యవతి రాథోడ్ విజ్ఞప్తి



## రాష్ట్రంలో యువతకు అన్యాయం

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ

యువకుల బలిదానాలను గుర్తించింది

2

లీకేజీల పేరుతో ప్రశ్న పత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుంది

ములుగు ఎమ్మెల్యే సీతక్క విమర్శలు

## భారత్-కెనడాల మధ్య ఉద్రిక్తతలు..

విమాన టికెట్ ధరలకు రెక్కలు

11

## బీఆర్ఎస్‌కు మైనంపల్లి రాజీనామా

ప్రజల కోరిక మేరకే ముందుకు నడుస్తా

దేనికీ లొంగే ప్రసక్తి లేదు

కాంగ్రెస్‌లో చేరిక ఖాయం అయ్యింది

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



2

## బీఆర్ఎస్‌లో ఏపూరి గానం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణకు తీవ్రనష్టం వాటిల్లబోతున్నదని పసిగట్టారు. 'తెలంగాణకు ప్రత్యామ్నాయం.. పర్యాయపదం కేసీఆరే అని విశ్వసిస్తున్నాను' అని ప్రకటించి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అడుగులో అడుగేయటానికి నిర్ణయించుకున్నారు.

త్వరలో గులాబీ గూటికి.. ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ సమక్షంలో కలిసిన ఆయన కేటీఆర్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఇరువురూ పరస్పర క్షేమసమాచారాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను త్వరలో బీఆర్ఎస్లో చేరనున్నట్టు ఏపూరి సోమన్న ప్రకటించారు. ప్రజాగాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఏపూరి సోమన్న నిర్ణయాన్ని మంత్రి కేటీఆర్ స్వాగతించారు. తెలంగాణ అభివృద్ధిలో తానూ భాగస్వామ్యం కావాలని సోమన్న నిర్ణయించుకోవడం శుభపరిణామం అని కేటీఆర్ పేర్కొన్నారు. సందర్భం వచ్చినపుడు తెలంగాణ శక్తులన్నీ ఏకం అవుతాయని చెప్పటానికి ఏపూరి సోమన్న గొప్ప ఉదాహరణ అని తెలిపారు.

**కొన్ని గ్రూపులతో తెలంగాణకు నష్టం: ఏపూరి**

'తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు నేను ప్రజల్లో ఉన్న. ప్రజల్లో బలంగా ఉన్న అభిప్రాయాలను, వారి జీవితాలను దగ్గరి నుంచి చూసిన అనుభవంతో చెప్తున్న. రాష్ట్రంలో తిరుగుతున్న కొన్ని గ్రూపుల వల్ల.. గ్యాంగులతో తెలంగాణకు నష్టం. మతతత్వశక్తులు, గ్రూపు రాజకీయాలతో తీవ్ర ప్రమాదం ఉన్నది' అని ఏపూరి సోమన్న చెప్పారు. రాష్ట్రంలో తాను 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని, ఆ సమయంలో కేసీఆర్ ప్రభుత్వం మీద, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మీద ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టమైందని పేర్కొన్నారు. తన అనుభవంతో చెప్తున్న మాట తప్ప సొంత అభిప్రాయం కాదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ఆనాడు ఆడిపాడినట్టే.. నేడు తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలని, కేసీఆర్తో మమేకమై పనిచేయాలని నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ఇంకా అభివృద్ధి జరగాలంటే అధి కేసీఆర్తోనే సాధ్యమని తేల్చిచెప్పారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తాను కేసీఆర్‌తోనే నడుస్తానని తెలిపారు.

## స్కీముల పేరుతో స్కాముల్లు చేసి కోట్లు స్వాహా..

### వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల ట్వీట్

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): స్కీముల పేరుతో బీఆర్ఎస్ నేతలు స్కామ్‌లు చేసి లక్ష కోట్లు కాజేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎన్నికలు వచ్చేసరికి కొత్త కొత్త స్కీమ్లంటూ పిట్ట కథలు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను సంక్రాంతి గంగిరెద్దులతో పోల్చే చిన్న దొర.. కుంభకర్ణుడికి అసలైన వారసుడని శుక్రవారం ట్విట్టర్ వేదికగా అధికార పార్టీపై మండిపడ్డారు. 8 ఏళ్లలో ముష్టి 30 వేల ఇండ్లు కట్టిన మీరే దేశానికి ఆదర్శం అయితే.. 5 ఏళ్లలో 42 లక్షల పక్కా ఇండ్లు కట్టించిన వైఎస్సార్ పాలనను ఏమ నాలన్నారు.

## మేలుకో మిత్రమా..

బెంగళూరు, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు పూర్తయిన తరువాత చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ నిద్రాణ స్థితిలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటిని తిరిగి పనిచేయించడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నా ఇంకా ఎలాంటి సంకేతాలు రావడం లేదు. అయితే వాటితో సంబంధాలను తిరిగి పునరుద్ధరించుకోడానికి ప్రయత్నాలు సాగుతాయని ఇస్రో శుక్రవారం తెలియజేసింది. వాస్తవానికి చంద్రయాన్ 3 ప్రయోగం లోని ల్యాండర్, రోవర్లు 14 రోజులే పనిచేస్తాయి. భూమిపై 14 రోజులంటే జాబిలిపై ఒక పగలుకు సమానం. ఆ తర్వాత సూర్యాస్తమయం కావడంతో రోవర్ ఈ నెల 2న, ల్యాండర్ 4 న నిద్రాణ స్థితిలోకి శాస్త్రవేత్తలు పంపారు. చంద్రునిపై రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు మైనస్ 120 నుంచి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్కు పడిపోతాయి. అంతటి శీతల పరిస్థితుల్లో రోవర్, ల్యాండర్లు పనిచేసే అవకాశాలు తక్కువగా ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం రోవర్, ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద ఉన్నాయి. అక్కడ ఇప్పుడు సెప్టెంబర్ 20 నుంచి తిరిగి సూర్యోదయం ప్రారంభమైంది. సెప్టెంబర్ 22 నుంచి సోలార్ ప్యానెళ్లు, ఇతర పరికరాలు పూర్తిగా చార్జి అవుతాయి కాబట్టి పనిచేస్తాయన్న ఆశ కలుగుతోందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నిలేష్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వాటిని తిరిగి చైతన్యపర్చి ప్రయోగాలు చేయించాలన్న ప్రయత్నంలో ఇస్రో ఉంది.

# కమలంలో కలకలం!



హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): రాష్ట్ర బీజేపీలో అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. మరో రెండు వారాల్లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడొవచ్చనే అంచనాల నేపథ్యంలో... పార్టీలో ఏర్పడుతున్న పరిస్థితులు కమలనాథుల్లో కలవరం పుట్టిస్తున్నాయి. ఇటీవల జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపీ జి.వివేక్ వెంకటస్వామి నివాసంలో పలువురు అసంతృప్త నేతలు భేటీ అయ్యారు. ఇతర జాతీయ కార్యవర్గసభ్యులు విజయశాంతి, గరికపాటి మోహన్రావుతో పాటు మాజీ ఎంపీలు కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి, చాడ సురేష్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్రెడ్డి, జి.విజయరామారావు, ఎం.రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొన్న ఈ సమావేశం పార్టీలో కలకలం సృష్టించింది. పార్టీలో తమకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని భావిస్తున్న ఈ నేతలంతా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి గుడ్‌బై చెప్పే అవకాశం ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు పార్టీ ఏర్పాటైనప్పటి నుంచి ఉన్న సీనియర్ నేత, నగర పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి, ఆయన భార్య బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మలు.. తాము పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసినా, తగిన గుర్తింపు లేదని పేర్కొంటూ బీజేపీకి రాజీనామా చేశారు. సుదీర్ఘకాలంగా పార్టీలో ఉన్నందున తమకు అంబర్పేట అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరితే నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వెంకటరెడ్డి ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇటీవల భేటీ అయిన నేతల అసంతృప్తికి కారణాలు తెలుసుకుని వారిని బుజ్జగించే బాధ్యతను రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి ప్రకాష్ జవదేకర్కు నాయకత్వం అప్పగించినట్టు పార్టీవర్గాల సమాచారం.

**మాకేదీ గుర్తింపు..?**

రాష్ట్ర పార్టీలో ముఖ్య నేతలుగా, జాతీయ కార్యవర్గ సభ్యులు, సీనియర్లుగా ఉన్నా తమకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం లేదనేది అసంతృప్త నేతల ప్రధాన ఫిర్యాదుగా ఉన్నట్టు సమాచారం. అలాగే పార్టీ తీరు, నాయకత్వం వ్యవహారశైలి పైనా వారు ఆగ్రహంతో ఉన్నారని, అధిష్టానం వైఖరి, ముఖ్యంగా పార్టీ అగ్రనేత అమిత్ షా అనుసరిస్తున్న తీరు సైతం సమావేశంలో చర్చకు వచ్చినట్టు చెబుతున్నారు.

హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా.. కేవలం రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్లతోనే అమిత్ షా సమావేశం కావడం, తమను దూరం పెట్టడంపై వీరంతా కినుక వహించినట్టు తెలుస్తోంది. మోదీ, అమిత్షా, నడ్డాలు రాష్ట్ర పర్యటనకు వచ్చినపుడు సైతం ఆయనకే గుర్తింపునివ్వడం, వేదికపైనా తమ పక్కన అవకాశం కల్పించడం వంటి వాటిపై కొందరు నేతలు గుర్రుగా ఉన్నట్టు సమాచారం.

**ఈటల తీరుపై అసహనం!**

గతంలో పార్టీ చేరికల కమిటీ చైర్మన్గా, ఇప్పుడు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటల వ్యవహరిస్తున్న తీరుపై పలువురు నేతలు అసహనంతో ఉన్నట్టు చెబుతున్నారు. తమకు తెలియకుండా, కనీసం సంప్రదించకుండా తమ ప్రాబల్య ప్రాంతాలు, నియోజకవర్గాల్లో చేరికలను ఈటల ప్రోత్సహించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల తమను సంప్రదించకుండా సంగారెడ్డి, ములుగు జిల్లాల్లో కొందరిని చేర్చుకోవడంపై వారు గుర్రుగా ఉన్నట్టు సమాచారం.

**వారు నిత్య అసంతృప్త వాదులే..!**

మరోవైపు అసంతృప్త నేతల తీరుపై ఇతర నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వీరు నిత్య అసంతృప్తులంటూ మండిపడుతున్నారు. తాము అనుకున్న స్థాయిలో సమన్వయంతో పని చేయడం లేదని, ఇలాగైతే తామే ఢిల్లీ నుంచి ఎన్నికల కార్యాచరణను అమలు చేయాల్సి ఉంటుందంటూ క్లాస్ తీసుకునేందుకే.. కిషన్రెడ్డి, సంజయ్, ఈటలతో అమిత్ షా ప్రత్యేకంగా భేటీ అయ్యారని వారు వివరిస్తున్నారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను కూడా అమిత్షా పిలవలేదంటూ వారు గుర్తు చేస్తున్నారు.

**అధినేతల తీరుతో తప్పుడు సంకేతాలు!**

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, ఇది కేసీఆర్ సర్కార్కు, బీఆర్ఎస్‌కు ఏటీఎంగా మారిందంటూ విమర్శలు గుప్పించిన అమిత్ షా, నడ్డాలు.. ఇదిగో విచారణ, అదిగో విచారణ అంటూ తాత్సారం చేయడమే తప్ప ఎలాంటి చర్య తీసుకోకపోవడం, ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇంకా అరెస్టు చేయకపోవడం వంటివి ప్రజల్లో తప్పుడు సంకేతాలకు కారణమౌతున్నాయని అసంతృప్త నేతలు అభిప్రాయపడుతున్నట్టు తెలిసింది. కీలక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని జరుగుతున్న ప్రచారాన్ని ఈ కారణంగా గట్టిగా తిప్పికొట్టలేకపోతున్నామని వారు పేర్కొంటున్నట్లు సమాచారం.

## 70 స్థానాలపై స్పష్టత..!

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలుతోపాటు ఇతర సభ్యులు ఇందులో పాల్గొన్నారు.

గురువారం భేటీలో 35 వరకు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన కమిటీ... శుక్రవారం ఐదు గంటల పాటు చర్చించి మరో 5 స్థానాల్లో అభ్యర్థులను ఫైనల్ చేయడంతోపాటు, ఇంకో 30 సీట్లకు వడపోత పూర్తి చేసింది. రాజకీయ, కుల సమీకరణాలు, ప్రజాక్షేత్రంలో బలాబలాలు, సర్వే నివేదికల ఆధారంగా ఈ 30 స్థానాల్లో ఇద్దరేసి నేతలను ఎంపిక చేసినట్టు తెలిసింది.

ఈ లిస్టులో ఎల్బీనగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్, శేరిలింగంపల్లి, బోథ్, ఖానాపూర్, కరీంనగర్, డోర్నకల్, మహబూబాబాద్, పరకాల, జనగాం, వర్ధన్నపేట, వనపర్తి, నారాయణపేట, నకిరేకల్, తుంగతుర్తి, నర్సాపూర్, దుబ్బాక, నారాయణఖేడ్, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మునుగోడు, సికింద్రాబాద్, హుస్నాబాద్ తదితర నియోజకవర్గాలు ఉన్నట్టు తెలిసింది.

వీటికి ఎంపిక చేసిన ఇద్దరు అభ్యర్థుల్లో ఒకరిని ఫైనల్ చేసే అధికారాన్ని కేంద్ర ఎన్నికల కమిటీకి అప్పగించాలని భేటీలో నిర్ణయించినట్టు సమాచారం. సునీల్ కనుగోలు బృందం చేసిన సర్వేలతోపాటు ఏఐసీసీ తరపున చేయించిన ఇతర సర్వేల ఆధారంగా అభ్యర్థిని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. మిగతా 50 స్థానాల్లో అభ్యర్థుల ఖరారు కోసం కమిటీ మరోమారు భేటీ కానుందని అంటున్నాయి.



**అభ్యర్థుల ఎంపికపై నేతల మధ్య విభేదాలు**

ఢిల్లీ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు వాడీవేడిగా సాగినట్టు తెలిసింది. 40 స్థానాలు మినహా.. మిగతా సీట్లకు అభ్యర్థుల ఎంపికపై నేతల మధ్య తీవ్రస్థాయిలో భేదాభిప్రాయాలు వ్యక్తమైనట్టు సమాచారం. కొన్ని స్థానాలపై చర్చ సమయంలో తీవ్ర స్థాయిలో వాదనలు చేసుకున్నట్టు తెలిసింది.

'అసలు కాంగ్రెస్, వలస నేతలు' అన్న ప్రాతిపదికన ఈ వాగ్వాదం జరిగిందని.. ఎన్నారైలు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల పేర్లను సీఈసీకి పంపే విషయంలో నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. మెజార్టీ సభ్యులు ఒక్క పేరే సూచించిన పలు నియోజకవర్గాల్లోనూ అభ్యర్థి ఎంపిక ఫైనల్ కాలేదని.. అలాంటి స్థానాలను ప్రస్తుతానికి పక్కనపెట్టాలని కొందరు నేతలు పట్టుబట్టినట్టు తెలిసింది.

ఈ విషయంపై టీపీసీసీ ముఖ్య నేత ఒకరు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో ఏం జరిగిందని తెలుసు కున్న తర్వాత చాలా స్థానాలైపై ఏకాభిప్రాయం కుదిరే పరిస్థితే కనిపించడం లేదు. హైకమాండ్ కచ్చితంగా జోక్యం చేసుకోవాల్సిందే. చివరికి ఎవరి పేర్లు వాళ్లు పంపేలా ఉన్నారు. వచ్చే వారంలో జరిగే సమావేశంలో ఏం జరుగుతుందో చూద్దాం.. అని వ్యాఖ్యానించడం గమనార్హం.

## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరణ

### సూర్యాపేటలో ఐటీ హబ్ ఏర్పాటుకు నిర్ణయం

### అక్టోబర్ 2న కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం

హైదరాబాద్,సెప్టెంబర్ 22 (మనం న్యూస్): ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ సేవలను విస్తరించాలనే లక్ష్యంగా ముందుకెళ్తున్న తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేటలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పాత కలెక్టరేట్‌లో 9 కంపెనీలతో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఈ ఐటీ టవర్‌ను అక్టోబర్ 2వ తేదీన మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టాస్క్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ) అధికారులతో కలిసి బ్రోచర్‌ను విడుదల చేశారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయబోయే ఐటీ టవర్‌లో తొలి దశలో భాగంగా 180 మందికి ఉపాధి కల్పించనున్నట్లు మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే సూర్యాపేటలో ఈ నెల 26న ఐటీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఐటీ హబ్‌లో ఏర్పాటు కానున్న 9 కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి సెప్టెంబర్ 26వ తేదీన ఐటీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. సూర్యాపేటలోని సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా కొనసాగనుందని చెప్పారు. బీటెక్ చదివిన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల వ్యవధిలోనే ఐటీ కార్యకలాపాలు నిర్వహించేందుకు 9 కంపెనీలు ముందుకొచ్చాయని.. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు ముందుకు రానున్నట్లు తెలిపారు. రాబోయే మూడేండ్ల కాలంలో ఐటీలో హైదరాబాద్ తర్వాత సూర్యాపేటను తీర్చిదిద్దుతామని అన్నారు. కాగా, వచ్చే నెల 2న మంత్రి కేటీఆర్ సూర్యాపేటతో పాటు నల్లగొండ జిల్లాలోనూ పర్యటించనున్నారు. నల్లగొండలో ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న ఐటీ హబ్‌ను కూడా ప్రారంభించనున్నారు. వాటితో పాటు నల్లగొండలో రూ.234 కోట్లతో నిర్మించనున్న కళాభారతి, పానగల్ ఉదయ సముద్రం చెరువు, వల్లభరావు చెరువులను ట్యాంకుబండ్‌లుగా తీర్చిదిద్దే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇప్పటికే పూర్తయిన పలు అభివద్ధి పనులను ప్రారంభించనున్నారు.

## సమ్మె విరమించండి..

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): అంగన్వాడీటీచర్లు, హెల్పర్లు తక్షణమే సమ్మె విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సమ్మె విరమించి చర్చలతో వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు సంబంధించిన పలు అంశాలపైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని, జీఓలు జారీ అయ్యాక సమ్మెకు దిగడం సరికాదని ఆమె వ్యాఖ్యానించారు. శుక్రవారం అమీర్‌పేటలోని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టరేట్లో మంత్రి సత్యవతిరాథోడ్ మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీల్లో నమోదయ్యే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎక్కువమంది బలహీనవర్గాలకు చెందిన వారే ఉన్నారని, విధులు బహిష్కరించి సమ్మె చేయడంతో వారంతా ఇబ్బంది పడే అవకాశం ఉందని, వారి సేవలను తక్షణమే కొనసాగించాలన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయలబ్ధి కోసమే అంగన్వాడీలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీల క్రమబద్ధీకరణ అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని, దానిని రాష్ట్రప్రభుత్వం నెరవేర్చడం సాధ్యం కాదని చెప్పారు. అంగన్వాడీల తరపున డిమాండ్లు కేంద్రానికి నివేదిస్తామని, అవసరమైతే స్వయంగా వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి భారతి హోలికేరి, జేడీ లక్ష్మీదేవీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యువతకు అన్యాయం

ములుగు, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ విస్తతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ములుగు మండల పరిధిలోని అన్ని గ్రామాలకి సంబందించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. యువకుల బలిదానాలను గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.. తెలంగాణ రాష్ట్రంలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆమె పేర్కొన్నారు. లీకేజీల పేరుతో ఉద్యోగుల ప్రశ్న పత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుంది.. గల్లి గల్లికి ఒక వైన్ షాపు, ఇంటింటికి ఒక మద్యం షాపు పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తూ.. యువతను పక్క దారి పట్టిస్తుంది అని సీతక్క తెలిపింది. కరోనా సమయంలో కనిపించని నాయకులు, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ములుగుకి దండయాత్రలుగా వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చింది. ములుగు నియోజకవర్గం నా ఇల్లు, ములుగు ప్రజలు నా కుటుంబం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం.. రాబోయే కాలంలో ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని ఆమె తెలిపారు. టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చుకొని.. రాష్ట్రంతో పేరు బంధంతో పాటు పేగు బంధాన్ని కూడా కేసీఆర్ తెంచుకున్నారు.. ఓట్లప్పుడు పంచుదాం.. అధికారంలోకి రాగానే దోచుదాం అనేది ఇతర పార్టీల సిద్ధాంతం అని సీతక్క అన్నారు.

## ఆ గొంతులన్నీ మూగబోయాయి

### కవులు, కళాకారులు బీఎస్పీలోకి రావాలి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సంగారెడ్డి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): రాష్ట్ర సాధన ఉద్యమంలో పాటల రూపంలో ఉత్తేజపరిచిన గొంతులన్నీ మూగబోయాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని 'బీఎస్పీ శక్తి ప్రదర్శన' నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పారం ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కవులు, కళాకారులందరూ రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల గొంతుకల కోసం బీఎస్పీలోకి రావాలని పిలుపునిచ్చారు. విప్లవా త్మకమైన పాటలను రాసిన వారిని, పాడిన వారిని గుర్తు చేసుకుంటూ పాటలు పాడుతూ అక్కడున్న వారిని ఆయన ఉత్తేజపరిచారు. సీఎం కేసీఆర్ ఫామ్హౌస్ కోసమే రూ.2 వేల కోట్లతో కొండపోచమ్మ రిజర్వాయర్ను రెండేళ్లలో పూర్తిచేశారని, సంగమేశ్వర, బస్వేశ్వర ఎత్తిపోథల పథకానికి రూ.4 వేల కోట్లు మంజూరు చేయకపోతే క్రాంతి కిరణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు నటరాజన్ పాల్గొన్నారు.

**జర్నలిస్టుపై దాడిచేస్తే స్పందించని ఎమ్మెల్యే**

అందోల్లో అధికార పార్టీ నాయకుల అహంకారానికి అల్లాదుర్గం సాక్షి దినపత్రిక జర్నలిస్టుపై దాడిచేయడమే నిదర్శనమన్నారు. జర్నలిస్టు ఎమ్మె ల్యేగా ఉన్నా క్రాంతికిరణ్ జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు. ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్‌కు మైనంపల్లి రాజీనామా

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఒక వీడియో ప్రకటనను ఆయన విడుదల చేశారు. మల్కాజిగిరి ప్రజలు, శ్రేయోభిలాషుల కోరిక మేరకు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకే ముందుకు నడుస్తానని, దేనికీ లొంగే ప్రసక్తి లేదని వ్యాఖ్యానించారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మైనంపల్లి తన కుమారుడు రోహిత్‌కు మెదక్ నుంచి పార్టీ టికెట్ ఆశించారు. ఈ క్రమంలో గత నెల 21న బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడానికి కొన్ని గంటల ముందు మంత్రి హరీశ్‌రావుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయినా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన మైనంపల్లికే మరోమారు టికెట్ కేటాయించిన కేసీఆర్.. రోహిత్‌కు మాత్రం టికెట్ ఇవ్వలేదు. దీంతో మైనంపల్లి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనే ప్రచారం జరిగినా బీఆర్ఎస్ వేచి చూసే ధోరణి అవలంభించింది. ఈ నెల 26న ఢిల్లీలో సోనియా, రాహుల్ సమక్షంలో మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరిక ఖాయం అయ్యింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

**రాజశేఖర్‌రెడ్డికి టికెట్‌పై త్వరలో ప్రకటన**

నెల రోజుల క్రితం మైనంపల్లి ధిక్కార స్వరం వినిపించిన మరుక్షణం నుంచే కేసీఆర్ ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీంతో ఇప్పటికే రాజశేఖర్రెడ్డి పార్టీ కేడర్తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. మైనంపల్లి రాజీనామా నేపథ్యంలో రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని త్వరలోనే ప్రకటించే అవకాశముంది.

**ఎంపీగా పోటీ చేసిన మర్రి**

మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం నుంచి 2019లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతిలో 11 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి కూడా మల్కాజిగిరి లోక్సభ స్థానం నుంచే ఆయన పోటీ చేస్తారని భావించినా, తాజా పరిణామాల నేపథ్యంలో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్‌ను ఇచ్చి, సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయించే యోచన లో కేసీఆర్ ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

## విద్వేషాలు, మత కలహాలు సష్టించేందుకు బీజేపీ కుట్ర

### శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర

### రజాకార్ సినిమాను బీజేపీ నేతలే నిర్మించారు

### రజాకార్ సినిమాను తిరస్కరించండి

### తెలంగాణ ప్రజలకు కవిత పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): రజాకార్ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి బీజేపీ, అధికార బీఆర్ఎస్ మధ్య కొత్త ఫ్లాష్ పాయింట్‌గా మారింది. తెలుగు సినిమా 'రజాకార్'ని తెలంగాణ ప్రజలు తిరస్కరించాలని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మత కలహాలు లేకుండా సామరస్యానికి, శాంతికి తెలంగాణ మారుపేరుగా నిలిచిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రజల మధ్య విద్వేషాలు, మత కలహాలు సష్టించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. రజాకార్ సినిమాను బీజేపీ నేతలే నిర్మించారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆ చిత్రాన్ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. శాంతికి, సామరస్యాలకు, మత కలహాలకు తెలంగాణ మారుపేరు అని.. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు హైదరాబాద్‌కు వచ్చి పని చేస్తారు. కాబట్టి శాంతిభద్రతలు కాపాడాలి. కాబట్టి ఇలాంటి వివాదాస్పద చిత్రాలను తిరస్కరించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని కవిత అన్నారు. ప్రజల మధ్య దూరాన్ని పెంచే అంశాలపై సినిమాలు తీసే కొత్త ట్రెండ్‌ను విపక్షాలు ప్రారంభించాయని బీజేపీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, దురదష్టవశాత్తు ఈసారి మన తెలంగాణలో బీజేపీ అలాంటి కుట్ర చేస్తోందని ఆమె మండిపడ్డారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న 'రజాకార్' సినిమా ట్రైలర్ విడుదలైంది. అప్పటి నుంచి ఈ ట్రైలర్ రాజకీయ నాయకుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. 2 నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమా ట్రైలర్‌లో నిజాం పాలనలో హైదరాబాద్‌లోని హిందూ ప్రజలపై రజాకార్లు చేసిన క్రూరత్వం మరియు దౌర్జన్యాలను చూపిస్తుంది. ట్రైలర్‌లో వివాదాస్పద డైలాగ్‌లతో పాటు సున్నితమైన సన్నివేశాలను కూడా చూపించారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటివి చేస్తున్నారని మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకే ఇలాంటి సినిమాలు తీస్తున్నారని బీజేపీపై మండిపడ్డారు.

# రైతుల రుణమాఫీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- కొత్త రుణాలపై అవగాహన కల్పించాలి
- బ్యాంకర్లు పెండింగ్ పనులపై దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




సిద్దిపేట, సెప్టెంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వం రైతులకు చేస్తున్న రైతు రుణమాఫీ ప్రక్రియ , కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో ఆయన రైతురుణమాఫీ ప్రక్రియ, కొత్త రుణాల పంపిణీ గురించి అదనపు జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపిజివిబి బ్యాంకులో 8 వేల మంది రైతులకు గాను రూ. 60 కోట్లు, ఎస్‌బిఐలో 6 వేల మందికి గాను 35 కోట్లు, యుబిఐలో 4 వేలకు గాను 20 కోట్లు, ఇతరత్రా బ్యాంకుల్లో సుమారు 4 వేల అకౌంట్లకు గాను 50 కోట్లు పెండింగ్‌లో ఉన్న రైతు రుణమాఫీ నగదును వేగంగా రైతులకు అందించాలని బ్యాంకర్లకు తెలిపారు. డిబిటి ఫెయిల్యూర్ పెండింగ్‌లో ఉన్న 256 అకౌంట్లకు రైతు రుణమాఫీ పోర్టల్‌లో ఎస్‌బిఐ, ఏపిజివిబి బ్యాంకుల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. బ్యాంకర్ల నుండి వివిధ గ్రామాల్లో పెండింగ్ జాబితాను తీసుకొని సమస్యలను తీర్చాలన్నారు. తదుపరి జరిగే సమావేశాలకు బ్యాంకర్ల ఆర్‌ఎంలు ఖచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త రుణాలు అందుకునేందుకు అర్హత కలిగిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి రైతులకు రుణాలకు సంబంధించిన విషయాల గురించి వివరించాలన్నారు. గ్రామాల్లోని రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి క్రాప్‌లోన్‌లు తీసుకునేలా రైతులను ప్రేరేపించాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 3500 వీధి వ్యాపార రుణాలను వారంలోపు మెప్మా అధికారుల సహాయంతో బ్యాంకు మేనేజర్లు అందించాలని ఆదేశించారు. సెర్ప్‌లో 136 ఎంసిబిలకు గాను 11 కోట్లు, మెప్మా పరిధిలోని 75 ఎంసిబిలకు గాను 7 కోట్లు, బ్యాంకు లింకేజీలో వారంలోపు పూర్తి చేయాలన్నారు. ఆహార ఉత్పత్తి పిఎంఎఫ్‌ఎంఈ పరిధిలోని 94 యూనిట్లు వేగంగా పూర్తి చేయాలని, ట్రైకర్‌లోన్ పెండింగ్‌లో ఉన్న 20 రుణాలు, 131 ఎస్సీ కార్పోరేషన్ రుణాలను క్యాంప్ నిర్వహించి వారంలోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిఆర్‌డిఏ పిడి జయదవే ఆర్య, ఎస్‌బిఐ ఆర్‌ఎం అరుణ్, జ్యోతి, యుబిఐ డిఆర్‌ఎం రాఘవ రీజనల్ అధికారులు , మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆపద ఎదురైతే వెంటనే షీటీమ్‌కు సమాచారం అందించాలి
- విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్‌ఐ భువనేశ్వర్‌రావు




మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని భూంపల్లి ఎస్‌ఐ భువనేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధి భూంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూంపల్లి ఎస్‌ఐ భువనేశ్వర్ మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉంటూ సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఉండాలన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 673443 నెంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడూ షీ టీమ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ, షీటీమ్ సిబ్బంది, కిషన్ పవర్, వీణ, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఛైర్మన్‌గా వెంకటయ్య నియామకం పట్ల ఐతం శ్రీనివాస్ హర్షం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: భూంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు బక్కి వెంకటయ్యకు ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించడం హర్షించదగ్గ విషయమని బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఐతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు.

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి అధికారంలో ఉండి పేద ప్రజలపై భారం మోపుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి రాగానే ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్, దేశంలో బీజేపి పార్టీలు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్, మహేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగుల చేతిలో బిఆర్‌ఎస్ పతనం తప్పదు

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్



బెజ్జంకి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: గత ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి అమలు చస్తామని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కారన్నారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగుల చేతుల్లో బిఆర్‌ఎస్ పతనం ఖాయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ మండిపడ్డారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల మహాసభ స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరస్తున్నాయని, యువత పెద్ద చదువులు చదివి ఇక్కడ ఉపాధి లేక విదేశాలకు కూలీలుగా వలసపోతున్నారన్నారు. ప్రభుత్వ శాఖలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదని, దీని మూలంగా ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో నిరుద్యోగ తగిన బుద్ధి చెప్తుందన్నారు.

## గ్రామీణ పేదలకు అండగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు

- బీజేపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్




తొగుట, సెప్టెంబర్ 22. మనం న్యూస్: నిరుపేదలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అంబాటులో ఉంటున్నారని బీజేపి పార్టీ తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. కాన్గల్, గోవర్ధనగిరి, ఎల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన షీలా అంజయ్యకు రూ.9 వేలు, గొల్ల ఆగయ్యకు రూ. 9 వేలు, తోయేటి వెంకటమ్మకు రూ. 22 వేల 500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతోబీజేపి మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే నాయకుడు లేకుంటే అభివృద్ధి కుంటుపడుతుందన్న విషయాన్నిగమనించి ప్రతిపక్ష నాయకుడైనా సరే అని దుబాబక ప్రజలు ఉప ఎన్నికల్లో బీజేపి తరుపున రఘునందన్‌రావును ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. నాటి నుండి తీరిక లేకుండా నిరంతరం దుబ్బాక నియోజకవర్గ అబివృద్ధికై అసెంబ్లీలోనే కాకుండా వివిధ వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినందునే నేడు బిఆర్‌ఎస్ నిధులు మంజూరు చేసిందన్నారు. తొమ్మిదేళ్ల నుండి ఏమీ చేయలేని ఎంపి ఇప్పుడు పనులన్నీ మేమే చేస్తున్నామంటూ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి, ఎల్లారెడ్డిపేట గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, గ్రామాధ్యక్షులు గొల్ల స్వామి యాదవ్, నాయకులు మాధవరెడ్డిగారి సుభాష్‌రెడ్డి, మరుపల్లి రాజు గౌడ్, మరుపల్లి మల్లేశ గౌడ్, గుల్ల రాజు, పరమేష్, నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో బిఆర్‌ఎస్‌కు మరో షాక్

- పోసాన్‌పల్లి గ్రామ బిఆర్‌ఎస్ యువకుల రాజీనామా
- ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరిక



దౌల్తాబాద్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: మొన్నటి వరకు బిఆర్‌ఎస్‌కు కంచుకోటగా నిలిచిన దౌల్తాబాద్ మండలం ఎన్నికలు సమీపిస్తున్న వేళ కంచుకోట మెల్లమెల్లగా కదులుతూ బీజేపికి బలాన్ని చేకూర్చేలా నిలుస్తుంది. మొన్నటికి మొన్న దౌల్తాబాద్ మండలం నుండి ఓ ప్రజా ప్రతినిధి బీజేపిలో చేరగా శుక్రవారం రోజున మండల పరిధిలోని పోసాన్‌పల్లి గ్రామంలోని బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన 50 మంది యువకులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేతుల మీదుగా వారు బీజేపి పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిష్పక్షపాతంగా, నిష్కల్మశంగా అందిస్తున్న సేవలను యువత గమనిస్తున్నారని, దాని ఫలితమే నేడు పోసాన్‌పల్లి గ్రామ యువత బీజేపిలో చేరడానికి నిదర్శనమన్నారు. బీజేపి ఎల్లప్పుడూ యువతను ప్రోత్సహిస్తూ, యువతలోని నైపుణ్యాన్ని వెలికితీసేలా, యంగ్ ఇండియాను తయారు చేసేలా, ప్రతి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తనదైన శైలిలో ముందుకు సాగుతుందన్నారు. ఇవేమీ పట్టని బిఆర్‌ఎస్ బీజేపిపై అసత్య ప్రచారాలు, దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంటే బిఆర్‌ఎస్ తమ కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తూ, రాష్ట్ర పతనానికి కారణమవుతుందన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరింతమంది బీజేపిలో చేరనున్నారని, మరోసారి దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి జెండా ఎగరడం ఖాయమన్నారు. బీజేపిలో చేరిన వారిలో అబ్రమైన శ్రీశైలం, ప్రశాంత్, సుధాకర్, జయరాములు, సుధాకర్, నవీన్, కృష్ణ, రాము, సత్యం, ఎల్లం, పోచయ్య,న ర్సింలు, లక్ష్మీపతి, రజనీకాంత్, మల్లేశం, నాగరాజు, అరవింద్, విజయ్, కాంత్, కర్ణాకర్, మహేష్, తరుణ్, విగ్నేష్, భాస్కర్, శ్రీకాంత్, రాజు, నరేష్, నాగులు , తులసీదాస్, రాజు తదితరులు పార్టీలో చేరారు.

## అర్హత లేని వారికి పథకాలు

- లోకల్ లీడర్ మాయాజాలం
- లబ్ధిదారుల ఆశలకు గండి
- బాహాటంగా వెలిసిన ఫ్లెక్సీలు
- పాలమాకులలో ఫ్లెక్సీ సంచలనం




నంగునూరు, సెప్టెంబర్, 22, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటే గ్రామాల్లోని లోకల్ లీడర్లు తమ మాయాజాలంతో నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించకుండా తమకు అనుకూలంగా ఉన్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి హరీష్‌రావు చొరవ చూపి నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదంటూ శుక్రవారం బాధితులు పాలమాకుల బస్టాండ్ వద్ద తమ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని వేశారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలకు మేము అర్హులం కామా.... అని నిరసన వ్యక్తం చేస్తూ పాలమాకుల గ్రామానికి చెందిన ఎండి. రఫిక్, శనిగరం కనకయ్య, నాగిరెడ్డి, రాజిరెడ్డిల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీ హుస్నాబాద్ సిద్దిపేట రోడ్డు పాలమాకుల బస్టాండ్ వద్ద వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలో తమకు మైనార్టీ లోన్, డబుల్ బెడ్‌రూమ్, బిసి లోన్, గృహలక్ష్మి వంటి పథకాలకు మేము అర్హులం కాదా, మాకు ఎందుకు ఇవ్వరు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వినూత్న రీతిలో బాధితులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై పెట్టిన ఫ్లెక్సీలు చూస్తూ అటుగా వెళ్లే ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో సీఎంఆర్‌ఎఫ్ పంపిణీ

- మల్లుపల్లి ఉప సర్పంచ్ కనకరాజు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించినట్లు మల్లుపల్లి ఉప సర్పంచ్ కనకరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో బట్టికాడి నర్సింలు, రుద్రారం శ్యామల, జింకని రేవణ్, జింకని శ్రీమన్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో నిరుపేద కుటుంబ ప్రజలు వైద్యం చేయించుకొని సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయడంతో వారికి చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, కనకయ్య, శ్రీనివాస్, కుమార్, రాజు, భానుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్‌లో గ్రామ సభ

- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన




తొగుట, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, వీధి దీపాలు, మురికి కాలువల పరిశుభ్రత గురించి, గ్రామంలోని ఇతర సమస్యల పట్ల వార్డు సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా భాగంగా తుక్కాపూర్‌లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, గ్రామంలో అపరిశుభ్రత వల్ల డెంగ్యూ, మలేరియా, వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ వార్డు మెంబర్ల సమక్షంలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి, వార్డు సభ్యులు బోయిని బాలరాజు, చెరుకు రేణుక, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆశ వర్కర్ చిక్కుడు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



చిన్నకోడూరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్: పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుంటుందనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ అన్నారు. మండల పరిధి మెట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డిలతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా సిసి రోడ్లను నిర్మించినట్లు తెలుపుతూ మెట్‌పల్లిలో రూ. 20 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మెట్‌పల్లి గ్రామం అభివృద్ధి పనులతో ఆదర్శంగా ముందుకు దూసుకుపోయిందన్నారు. రూ.40 లక్షల నిధులతో మాచాపూర్, మెట్‌పల్లి గ్రామాలను కలిపే బీటి రోడ్డు రోడ్డును రెన్యువల్ చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కనకరాజు, ఉప్పసర్పంచ్ కొత్త శంకర్, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, ధర్మాజీపేట తిరుపతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్య

- మంత్రి హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపిన వెంకటయ్య



మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన బక్కి వెంకటయ్య శుక్రవారం మంత్రి హరీష్‌రావును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. హరీష్‌రావును కలిసిన వారిలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, తెరాస నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, గుండం రాజమహేందర్‌రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

# సంక్షేమంలో తెలంగాణే నంబర్‌వన్ : ఎమ్మెల్యే చల్లా





- గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పరకాల, సెప్టెంబర్ 22, మనం న్యూస్: ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలంలోని 266, నడికుడ మండలంలోని 333, పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 362 మంది గహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గౌరవ పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ల కథ కంచికి చేరిందనే విషయాన్ని మరిచిపోయి ప్రజలకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకోవడానికి వస్తున్నారని నిప్పులు చెరిగారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనందించాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఒక్కో నియోజకవర్గం పరిధిలో 3వేల మంది అర్హులకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. మొదటగా ఇంటి నిర్మాణ పనులు చేసుకున్న వారికి ఈ నెల అకారులోగా మొదటి దఫా డబ్బులు వారీ ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్షాలు ఎవరెన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలు చేసిన గ్రామాల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ, పరకాల మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, గహలక్ష్మి లబ్ధిదారులు, బిఆర్ఎస్. నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## గణపతి వద్ద మహిళలు కుంకుమార్చనలు



నర్మెట్ట,సెప్టెంబర్22, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం వెంకటేశ్వర దేవాలయంలో కమిటీ అధ్యక్షుడు గోపుగోని సతీష్ కార్యదర్శి రాజశేఖర్ రేవంత్ ఉదయ్ బాల్రాజ్ అజయ్ నరేష్ ఆదిత్య ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని కుంకుమార్చన సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాగా నర్మెట్ట లోని ఎస్సార్ పెట్రోల్ పంప్ సమీపంలో గల వినాయకుని వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల అండాలు, గుర్రాల పద్మ, చెప్యాల సబిత, దేవరకల, గుర్రాల లత, దేవర సరోజన, దేవర పద్మ, తాండ్ర సమ్మక్క, రమ, సల్ల సుజాత, గుర్రాల పుష్ప, పగలబోయిన దివ్య, కాసాని రజిత, గోపగోనిశో, బండి జ్యోతి, అరుణ, రాజేశ్వరి, నాగిళ్ళ కవిత, వినోద, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పేదల ప్రభుత్వం

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : బీఆర్ఎస్ పేదల ప్రభుత్వమని, నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామేర మండలాలకు చెందిన 32మంది లబ్దిదారులకు 19,84,000/- రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారీ నివాసంతో పాటు పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కషి చేస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల అభివద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి శ్రీరామరక్షగా నిలుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారు అన్నారు. గత పాలకులు పేదవారిని పట్టించుకోకుండా అందినకాడికి దోచుకున్నారని మండిపడారు. పేదవాడికి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి కంటికి రెప్పల కాపాడుకుంటుందన్నారు.

**లబ్ధిదారుల వివరాలు:**

పరకాల మున్సిపాలిటీ (4)-2,06,500/-
పరకాల మండలం(8)- 3,40,500/-
నడికూడ మండలం(10)- 6,20,000/-
ఆత్మకూరు మండలం(10)- 5,18,500/-
దామెర మండలం(5)- 2,98,500/-

ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగకపోతే చర్యలు తప్పవు

- ఎస్సై అభినవ్



కాటారం, సెప్టెంబర్ 22, మనం న్యూస్: కాటారం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు ఎస్సై ఎం. అభినవ్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రౌడీ షీటర్లతో మాట్లాడుతూ సమాజంలో సత్ప్రవర్తనతో ప్రవర్తించకపోతే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి క్రైమ్ కేసులోనైనా ఇన్వాల్వ్మెంట్ ఉన్నట్లయితే సహించబోమని చర్యలు తప్పవని తెలిపారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్లు అరెస్ట్



వాజేడు, సెప్టెంబర్ 22, మనం న్యూస్: బుధవారం పోలీస్ ఉన్నతాధికారుల సమాచార, ఆదేశాలతో సిఐ వెంకటాపురం, వాజేడు మండల స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు, తమ పోలీస్ సిబ్బందితో సాయంత్ర సమయంలో వాహన తనిఖీలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్లను పట్టుకొని అరెస్టు చేసినట్లు సిఐ బండారి కుమార్ గురువారం వాజేడు పోలీస్ స్టేషన్ నుండి వెల్లడించారు. కాగా పోలీస్ అధికారుల ప్రకటన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు తమ 19వ పార్టీ ఆవిర్భవ వారోత్సవాలను పురస్కరించుకొని రక్షణ దళాలను టార్గెట్ చేస్తూ ప్రెషర్ బాంబుల తయారీకి కావలసిన సామాగ్రిని కొరియర్ల ద్వారా చేరుతుందని ఖచ్చితమైన పోలీసు ఉన్నత అధికారుల సమాచారంతోవాజేడు మండల పరిధిలో గల 163 వ జాతీయ రహదారి పై బుధవారం సాయంత్రం వాహన తనిఖీ నిర్వహించగా ఎటునాగారం నుండి వెంకటాపురం వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను తనిఖీ చేయగా ఆ ప్రయాణికులలో ఒక మహిళ ఒక మగ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని వాళ్ల దగ్గర ఉన్న బ్యాగ్ ను పరిశీలించగా అందులో పేలుడు పదార్థాలు గుర్తించిన అనంతరం తనదైన శైలిలో ప్రశ్నించగా వారిరువురూ మావోయిస్టు పార్టీ కొరియర్గా పనిచేస్తున్నట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. వారిలో మహిళా కొరియర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, రధగ్గంబాల బస్తి, సెకండ్ ఇంక్లైన్ కు చెందిన కలువల ఐలమ్మ అలియాస్ మీనా 47 సం తండ్రి రాజమల్లు, కులము మాదిగ, వత్తి లాప్ టెక్నీషియన్ గా గుర్తించారు. మరో వ్యక్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, నాగారం గ్రామమునకు చెందిన అల్లూరి దేవేందర్ రెడ్డి, తండ్రి మధుసూదన్ రెడ్డి, వయసు 40 సంవత్సరాలు వత్తి లారీ ఓనర్ గా గుర్తించి వెల్లడించారు. కలువల ఐలమ్మ అలియాస్ మీనా వద్ద 5420 రూపాయల నగదు తో పాటు 10 మీటర్ల కార్డెక్స్ వైర్, డేటానేటర్ 1, బ్యాటరీ సేల్స్ రెండు, టిఫిన్ బాక్స్, పది మీటర్ల ఎలక్ట్రికల్ వైర్, సాంసంగ్ సెల్ఫోన్1, ఐ డ్రాప్స్1, కాస్టర్ ఎంజి క్రీమ్ 25 గ్రామ్స్1, మేడి గ్రిప్ ఇంజక్షన్స్, ప్లాస్టర్ 25, ఒక ఎస్బిఐ ఎటిఎం కార్డు, ఉన్నాయన్నారు. రెండో వ్యక్తి అల్లూరి దేవేందర్ రెడ్డి వద్ద కూడా 1540 రూపాయల నగదుతో పాటు పేలుడు పదార్థాల సామాగ్రి ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు పార్టీ 19వ ఆవిర్భావ వారోత్సవాలను పురస్కరించుకొని కూంబింగ్ వెళ్తున్న పోలీసులను టార్గెట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా నిషేధిత మావోయిస్టు పార్టీ వారికి ఎటువంటి సహకారం అందించరాదని, వారితో కలిసి చట్ట వ్యతిరేక పనులు చేపట్టరాదని, నక్సల్స్ వారి స్వార్థ ప్రయోజనాల కోసమే అమాయక గిరిజనులను వాడుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉసిగొలుపుతూ గిరిజన యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. కావున ప్రజలు ఎవ్వరు సహకరించరాదని ప్రకటన ద్వారా సిఐ కుమార్ ప్రజలకు తెలిపారు.

# ప్రగతి భవన్‌లో ఆ ఇద్దరూ ఒకటయ్యారు

- అందరి నోళ్లు మూయించారా?




స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి శాసనసభ టికెట్ కేటాయించడంతో ప్రస్తుత శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య మధ్య గత కొంతకాలంగా పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది టికెట్ ప్రకటించిన నాటి నుండి దిష్టిబొమ్మల దగ్ధం సమావేశాలు చివరకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకష్ణ మాదిగ సైతం రాజయ్యకు మద్దతుగా ప్రకటన చేసి టికెట్టు ఇవ్వకపోవడం అన్యాయం అంటూ నిలదీశారు. ఇక రాజయ్య అంబేద్కర్ విగ్రహం దగ్గర బోరున విలపించారు. చివరి నిమిషం వరకు నాకే టికెట్ వస్తుందని ఆశతో ఉన్నాడు కొంతమంది ఎంపీపీలు జడ్పిటిసిలు తేల్చుకోలేకపోయారు. ఒకానొక సందర్భంలో డాక్టర్ తాటికొండ రాజయ్య మార్కెట్ యార్డ్‌లో జరిగిన సమావేశంలో ఏటీఎం ఎల్లిపోయింది బీటీమ నా పక్కనే ఉంది సి టీం రానున్నది అంటూ ప్రకటన కూడా చేశారు అంటే ఇప్పుడు ఏ.బి.సి .టీం లాంటిది ఏవీ లేకుండా నేరుగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.టి మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని హైదరాబాదు ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగ కలిసిన భారత రాష్ట్ర సమితి స్టేషన్ ఘనపూర్ యం.ఎల్.ఎ అభ్యర్థి శ్రీ కడియం శ్రీహరి ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ యం.ఎల్.ఎ తాటికొండ రాజయ్య, యం.ఎల్.సి శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగ ఇరువురితో మాట్లాడి సయోధ్య కుదిర్చి సమన్వయంతో పని చేసి ఘనపూర్ నియోజకవర్గం పైన గులాబీ జెండా ఎగురవేయాలని కోరడం జరిగింది. దీంతో స్టేషన్‌ఘన్పూర్‌లో ఇద్దరి మధ్య ర గలుగుతున్న విభేదాలు సమసి పోతాయని నాయకులూ భావిస్తున్నారు ఎందుకంటే రానున్న ఎన్నికలలో కలిసి పని చేస్తేనే ఇక్కడ గులాబీ జెండా ఎగురుతుంది తప్ప ఎవరికి వారు ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఏ గెలుస్తుందని అభిప్రాయాలు వెలవడు ఉన్నాయి. రాజయ్య టిఆర్ఎస్ పార్టీని వీడి పోతాడని కాంగ్రెస్ పార్టీలో చేరుతాడని ఇక లేదంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారని అనుకున్నాం అన్నీ సమస్య పోయినట్లేనని నాయకులు భావిస్తున్నారు.

# ఆపన్నహస్తం సీఎంఆర్‌ఎఫ్

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

నక్కలగుట్ట, సెప్టెంబర్ 22, మనం న్యూస్: పేదల పాలిట ఆపన్నహస్తం సీఎం సహాయనిధి అని పరకాల శాసన సభ్యులు శ్రీ చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్, గీసుగొండ, సంగెం మండలాల కు చెందిన 24 లబ్ధిదారులకు 30,94,500/- రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హనుమకొండలోని వారీ నివాసంలో పాటు ఊకల్ క్రాస్ ఎస్ ఎస్ గార్డన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ వైద్యసేవల్లో పెను మార్పులు వచ్చాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యం చేరువ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని, లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్లు సైతం ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల కోసం కోట్లాది వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషేంట్స్ తరపు కుటుంబ సభ్యులకు రూ. 5కే భోజనం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు.



**లబ్ధిదారుల వివరాలు:**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ(8)- 3,73,000/-
గీసుగొండ మండలం(8)- 4,14,509/-
సంగెం మండలం(8)- 3,73,000/-

ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు యంత్రాంగం అప్రమత్తం

- అన్ని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై గట్ల సుధాకర్

టేకుమట్ల, సెప్టెంబర్ 22, మనం న్యూస్: తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మావోయిస్టులు మావోయిస్టు వారోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా రెండు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది మావోయిస్టులు భూపాలపల్లి జిల్లాలలో మావోయిస్టుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీస్ శాఖ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీసులు గ్రామ గ్రామాన మమ్మురంగా తనిఖీలు నిర్వహిస్తూ నేడు టేకుమట్ల కూడలి వద్ద టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ సిబ్బందితో అడుగడుగునా గాలింపు చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపి తనిఖీ చేస్తూ ప్రతి ఒక్కరిని, అనుమానితులను విచారిస్తున్నారు. నక్సల్స్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దష్టి సారించి నిఘా తీవ్రతరం చేశారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులను అలర్ట్‌గా ఉండమని సూచనలు చేశారు. గ్రామాలలో అనుమానితులు తిరిగినట్లయితే వెంటనే మాకు సమాచారం అందించాలని అన్ని గ్రామాల ప్రజలను కోరారు.



## మహా అన్నదాన కార్యక్రమం



రాఘవేంద్ర నగర్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : శుక్రవారం రాఘవేంద్ర నగర్ రోడ్ నెంబర్ 2లో శ్రీగణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామప్ప జూనియర్ కళాశాల డైరెక్టర్ కరుణాకర్ గౌడ్ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట విగ్నేశునికి పంచబక్ష పరమాన్నాలతో నైవేద్యం సమర్పించి పూజ నిర్వహించి, సుమారు 400 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మండల సమ్మయ్య, జగన్, గణేష్, విజయ్, అన్నదాతలు నాగేశ్వరరావు, లీలావతి, తేజస్వి ఈ భక్తులు పాల్గొన్నారు.

## షైన్ రెసిడెన్షియల్ స్కూల్ ఆధ్వర్యంలో యు బ్లడ్ యాప్‌పై అవగాహన సదస్సు

- అవగాహన నిర్వహిస్తున్న విద్యార్థులు, యజమాన్యం



హసన్‌పర్తి, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని ఎర్రగట్టు గుట్ట వద్ద గల షైన్ రెసిడెన్షియల్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం యుబ్లడ్ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్ లో ఆధ్వర్యంలో యుబ్లడ్ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ యుబ్లడ్ యాప్ అనేది కష్టకాలంలో ప్రాణాపాయ స్థితిలో పేషంట్‌కి డోనర్‌కి మధ్య వారధిగా పనిచేస్తుందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో యు బ్లడ్ యాప్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ యాప్‌లో ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యు బ్లడ్ యాప్ అనేది ప్రతి నిరుపేద కుటుంబానికి గొప్ప సంజీవని, పేదల అప్పన్న హస్తం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యుబ్లడ్ యాప్ ఫౌండర్ ఎలమంచి డాక్టర్ జగదీష్ బాబును షైన్ స్కూల్ తరపున యజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజేంద్రకుమార్, యాదవ్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పూజలు అందుకుంటున్న గణనాథులు

- పోచన్నపేట జీ పీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



బచ్చన్నపేట, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : బచ్చన్నపేట మండలంలోని అన్నీ గ్రామాలలోను వాడ వాడల వినాయక విగ్రహాల మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి పండుగ నుండి కొలువుదీరిన గణనాథులు వాడవాడలో కొలువుదీరిన వినాయక ప్రతిమలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు రోజువారీగా రకరకాల ప్రతిమలతో వాడవాడలా ప్రధాన కూడలి లో వెలసిన వినాయక విగ్రహ ప్రతిమలతో నిత్య పూజలు చేస్తున్నారు. గణేష్ మండపాల్లోనూ ఉత్సవాల్లో భక్త జంటల నిత్యపూజల అనంతరం పలురకాల నైవేద్యాలను సమర్పించి భక్తులకు పులిహెర, తీపి పదార్థాలను అన్నదానం చేస్తున్నారు. రోజువారిగా గణేష్ మండపాల వద్ద ఉదయం సాయంత్రం గణేష్ మహారాజ్‌కిజై అంటూ వాడవాడలా వినాయకుల మండపాల వద్ద భక్తుల సందడితో కొనసాగుతున్నాయి. శుక్రవారం పోచన్నపేట గ్రామపంచాయతీ వద్ద కొలువుదీరిన విగ్నేశ్వరుడికి భక్త జంటలు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సద్ది లలిత మల్లారెడ్డి, మేకల చందన కష్ణారెడ్డి, మేకల రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, వంగ భాగ్య మహిపాల్ రెడ్డి, మేకల పద్మ అంజిరెడ్డి, మేకల మమత పార్థివ రెడ్డి, మేకల విజయలక్ష్మి రాజిరెడ్డి, వంగ లిఖిత రామ్మోహన్ రెడ్డి, మేకల యోగేశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రాజకుమార్, చండీశ్వర్, సద్ది వినయ్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, వంగ బిందు ప్రియ, ఆకుల నర్మద వెంకటేష్, చింతపండు రేవతి రమేష్, మనోహర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక



మర్పల్లి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): మండల పరిధిలోని దామస్తపూర్ గ్రామంలో నూతన కమిటీ కార్యవర్గాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో వేయడం జరిగింది గ్రామ నూతన అధ్యక్షులు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్లోం మహేందర్ రెడ్డి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల మల్లారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, క్లోం మైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పట్లోళ్ల నరసింహా రెడ్డి, సమ్మయ్య, ప్రభాకర్, నర్సింలు, సుదర్శన్ రెడ్డి, హనుమంత్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు పోతామని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

- రాష్ట్ర అభివృద్ధిలో మీరు చేస్తున్న సేవలు ఎనలేనివి
- తాండూరు నియోజకవర్గ రూపు రేఖలు మార్చిన ఘనత మీదే



యాలాల్ 22 సెప్టెంబర్ మనం న్యూస్ : తాండూరు నియోజకవర్గ అభి వృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిం చడమే కాకుండా మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకొని ముందుకు సాగుతున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనుల భూగర్భ వనరుల శాఖ మాత్యులు డా.పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను యా లాల మండల శ్రేణులు హైదరాబాదులోని సచివాలయంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల మాజీ జెడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, మండల సర్ప ంచుల సంఘం అధ్యక్షులు భీమప్ప, పెర్కం పల్లి యాదప్ప, ఉప్పరి అశోక్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో కాంగ్రెస్‌కి బలమైన ఓటు బ్యాంకు ఉంది

- బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్



బషీరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో శుక్రవారం రోజు కొర్విచెడ్ గని గ్రామంలో విలేకరుల సమావేశంలో బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపు పేరుతో గ్రామాల్లో తిరుగుతూ రమేష్ మహారాజ్ పై కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరియైన పద్ధతి కాదని వారన్నారు రమేష్ మహారాజ్ పెద్దమనసుతో యువకుడు మంచి వ్యక్తి అని నమ్మి మీకు అవకాశం కల్పిస్తే మహారాజు అండదండలతో మీరు గెలిచి కాంగ్రెస్ పార్టీ బతికి లేదు తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అసలే లేదు అనడం సరి అయిన వ్యాఖ్యలు కాదని పేర్కొన్నారు, తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా బలమైన కార్యకర్తలు ఉన్నారు బలమైన ఓటు బ్యాంకు ఉంది రాబోయే రోజుల్లో తాండూర్ నుంచి రమేష్ మహారాజ్ భారీ లో ఉంటారు అని మేము విశ్వసిస్తున్నాము లేనిపక్షంలో రమేష్ మహారాజ్ బలపరిచిన వ్యక్తికే మా మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణరావు, సత్యానందం, పవన్, శ్రీనివాస్ ,మునియప్ప, జగ్గప్ప, కాజా, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బిసి పొలిటికల్ జేఏసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పులిందర్ గౌడ్



కోడంగల్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) : కొడంగల్ పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థినిలు నిరసన తెలుపారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం జెఏసి నాయుడు పులీందర్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళ రిజర్వేషన్ల బిల్లును వర్గాల వారి కోటాను పరిగణలోకి తీసుకోకుండా అప్రజాస్వామికంగ బిల్లును పార్లమెంట్లోకి తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సామాజిక అణిచివేత నియంత కట్టుబాట్లు,విద్యకు దూరం అవడం వంటి వివక్షతలను ఎదుర్కొన్న బిసి ఎస్సి ఎస్టీ వర్గాల మహిళలకు ఈ మహిళా బిల్లులో ప్రాధాన్యత లోపించి, ధనిక వర్గాల మహిళల ప్రాతినిధ్యం పెంచుకునేందుకే మహిళా బిల్లు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి జనాభా దామాష ప్రకారం వివిధ వర్గాల మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే మహిళా బిల్లు ఉపయోగకరమని, పాలకులు నిర్ణయాన్ని పునఃసమీక్షించి అట్టడుగు వర్గాల మహిళలకు ప్రాధాన్యతను కల్పించే విధంగా చట్టాన్ని మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిసి సంఘం నాయకులు బీమరాజు,స్రవంతి, విజయలక్ష్మి, సంధ్య, స్వప్న, అక్షయ,సునీత,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో రెచ్చిపోయిన దొంగలు..!

- తాళం వేసిన ఇండ్లలో చోరీలు
- మరో ఇంట్లో వస్తువుల చిందర
- ఏజీ ఇమ్మానియేల్ చర్చి పాస్టర్ లక్ష్మణ్ పాల్
- ఇంట్లో బంగారం, నగదు అపహరణ





తాండూరు సెప్టెంబర్ 22 మనం న్యూస్ :వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలో గుర్తుతెలియని దొంగలు రెచ్చిపోయారు. తాళం వేసిన ఇండ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఓ ఇంట్లో బంగారం, నగదు అపహరించుకుపోగా, మరో ఇంట్లో ఏమి దొరకక పోవడంతో వస్తువులను చిందర వందరగా పడేశారు. ఈ సంఘటన పట్టణంలోని అయ్యప్ప నగర్, గ్రీన్ సిటీ కాలనీలలో కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు అయ్యప్ప నగర్ కు చెందిన ఏజీ ఇమ్మానియేల్ చర్చి లక్ష్మణ్ పాల్ గ్రీన్ సిటీలోని చెర్చ్ లో పాస్టర్ గా పనిచేస్తున్నారు. ఆయన భార్య అనారోగ్యానికి గురికావడంతో వైద్యం కోసం ఇంటికి తాళం హైదరాబాద్ వెళ్లారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగొట్టి లోపలికి చొరబడ్డారు.బీరువా తాళం ధ్వంసం చేసి లోపల ఉన్న సుమారు 3 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. దీంతో పాటు బెడ్ రూంలో ఉన్న చెర్చ్‌కు సంబంధించిన దాదాపు రూ. 15 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధిత పాస్టర్ లక్ష్మణ్ పాల్ తెలిపారు. మరోవైపు గ్రీన్ సిటీ కాలనీలో విఠల్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో చోరికి పాల్పడ్డారు. అక్కడ దొంగలకు ఎలాంటి. డబ్బులు, బంగారం దొరకపోవడంతో ఇంట్లో వస్తువులను చిందర వందర చేశారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. మరొ వైపు విఠల్ అనే వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో ఆయన వివరాలు తెలియరాలేదు. మరో బాధితుడు పాస్టర్ లక్ష్మణ్ పాల్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. వినాయక నిమజ్జనం పండగ ముందురోజు ఈ సంఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

## కెసిఆర్ హయాంలోని దేవాలయాలకు పునర్దశ

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 22(మనం న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోని తెలంగాణలోని దేవాలయాలకు పునర్దశ వచ్చిందని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ చిత్రలే ఔట్‌లో ఆలయ నిర్మాణం కోసం స్థలం, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించినందుకు డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గం లో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ చిత్రా లేఔట్ కాలనీలో బీటీ రోడ్ల కొరకు 90లక్షలు, డివైడర్ మీద గ్రిల్ పనుల కోసం 11 లక్షలు, పార్కులో సుందరికరణ నిమిత్తం 8 లక్షలు నిధులు , కాలనీలో ఆలయని ర్మాణం కోసం స్థలం కేటాయించినందుకు మంత్రి సబితాఇంద్రారెడ్డి కి వారి నివాసంలో కాలనీ వాసులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని అన్నారు.గౌరవ అధ్యక్షులు రేగట్టే సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి, సలహాదారులు మర్రి సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాఘవరెడ్డి,ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్,కిషోర్ రెడ్డి, శరత్, రామచందర్ రావు, నాగేంద్రయ్య, దివాకర్ రావు, నర్సింగరావు ,నరేందర్,సత్యనారాయణ, స్వామి రావు, చెర్లకోల సుధాకర్ రెడ్డి,గుప్తా, ఉదయ్ శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,ప్రకాష్, తిరుపతి రావు,అంజయ్య పాల్గొన్నారు.

## నేడు ఆర్కే పురంలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



ఎల్బీనగర్ సెప్టెంబర్ 22(మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన కార్య క్రమానికి హాజర వుతున్నట్లు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మాటాడుతూ టెలిఫోన్ కాలనీ జ్ఞాన సరస్వతి దేవాలయం పక్కన కాలనీ స్థలంలో దాదాపు రూ.36 లక్షలతో నిర్మించబోయే టెలిఫోన్ కాలనీ అసో సియేషన్ మహిళా భవన్ పనులకు శంకుస్థాపన చేస్తారు.రామకృష్ణాపురం కాలనీ పార్కులో దాదాపు రూ .13 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తారు. చిత్రా లేఔట్ కాలనీ లో రూ .89 లక్షలతో కూడిన బీటీ రోడ్లను రూ .11 లక్షలతో డివైడర్ సుందరీకరణను 8 లక్షలతో పార్క్ డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన చేస్తారు అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, కాలనీ అసోసియేషన్ సభ్యు లు, కాలనీవాసులు, మహిళా మండలి సభ్యులు, అధికారులు, తప్పక పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్ సెప్టెంబర్ 22(మనం న్యూస్)మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గం బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ ,సీనియర్ నాయకులు కానుగుల బాలు శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. సునీత రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ మహరాజ్, వెంకట శివ, రమేష్ ,హేమంత్,బాలు గౌడ్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసిలు అంటే లెక్క లేదా..?

- మండల సభలో సిరిపురం ఎంపిటిసి ఆవేదన
- క్రీడా స్థలంకు లక్ష వరకు ఖర్చు బిల్లు వచ్చింది రూ.17 వేలే
- వాడివేడిగా సాగిన సభ



లింగాల ఘనపురం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : ప్రజలు ఓట్లు వేస్తేనే మేము ఎంపిటిసిలుగా ఎన్నుకోబడామని మాకు కనీస గౌరవం, ఆహ్వానం లు ఎందుకు ఇవ్వటం లేదని సిరిపురం గ్రామ ఎంపిటిసి బర్ల మాధవి సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే సిరిపురం గ్రామ ఎంపిటిసి బర్ల మాధవి కుమార్ మాట్లాడుతూ సిరిపురం గ్రామం కు రాష్ట్ర అవార్డు వచ్చిందని ఆ అవార్డును జిల్లా కార్యాల యంలో ఇచ్చారని. ఆ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసికి అయినా నాకు ఏలాంటి ఆహ్వానం సమాచారం లేదని వాపోయారు. మాకు ఎందుకు ఆహ్వానం గౌరవం ఇవ్వటం లేదని. మేము అంటే లెక్క లేదా, మేము ప్రజల చేత ఎన్నుకోబడిన వారి మే కథ అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపిడిఓ సురేందర్ నాయక్ మాట్లాడుతూ మాకు ఏమి తెలియదు పై అధికారులు ఎలా చెప్పుతే అలా చేస్తామని చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకంపై చర్చ జరుగుతుండగా మండల సర్పంజ్ లు శ్రీధర్, విజయ్ మనోహర్. కష్ణ. సత్యనారాయణలు మాట్లాడుతూ క్రీడా ప్రగనం ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ ల వెంబడి పడ్డారు. ఆ ప్రగనానికి అయే ఖర్చు లక్ష రూపాయలు వరకు ఉంటే కేవలం రూ. 17 వేయిలు కేటాయించారు అని ఆరోపణలు చేశారు. ఏమైనా అంటే క్రీడా ప్రగానం ఉపాధి కూలీలతో చేయించుకోవాలని అధికారులు ఇప్పుడు చెపుతున్నారని అంటున్నారు. కొత్త గ్రామ పంచా యతీలో చేసిన పనులకు బిల్లులు రాక అప్పులు చేశామని మందోని గూడెం సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. లింగాల ఘనపురం అంగన్వాడీ సెంటర్ దారిని క్లియర్ చేయాలని లింగాల ఘనపురం సర్పంచ్ విజయ మనోహర్ సభ దష్టికి తీసుకవెల్లగా దీనిపై స్పందించిన ఎంపిపి జయశ్రీ వెంటనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సభను ఉద్దేశించి ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను ప్రజాప్రతినిధులు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్క రించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి ఎన్నికైన సందర్భంగా సిరిపురం గ్రామ సర్పంచ్ మర్రి లక్ష్మి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి బర్ల మాధవి కుమార్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేందర్ నాయక్, తహసీల్దార్ వినయ లత, అధికారులు, గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు, పిఎసియాస్ చైర్మెన్, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పాటు

- గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రిని కలిసిన తాండూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం




తాండూరు సెప్టెంబర్ 22 (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాల కవర్గం చైర్మన్ వీణ, వైస్ చైర్మన్ ఉమాశంకర్, డైరెక్టర్లు శుక్రవారం రోజు హైదరాబాద్ లో మంత్రి మహేందర్ రెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి మంత్రి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు మంత్రి మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, సిద్రాల శ్రీనివాస్, డైరెక్టర్లు హరిహరగౌడ్, షేక్ ఖాశిం అలీ,అంతారం ఎం ప్రకాష్, కుర్వ భీమప్ప, గోపాల్ రెడ్డి, ఎండీముస్తఫా, గోవింద్ నాయక్, వెంకటప్ప, మంత్రి వెంకటయ్య, శ్రీనివాస్, భానుప్రసాద్, ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ పార్టీ జండా ఆవిష్కరణ



కోడంగల్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం బిచ్చాల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చాకలి వెంకటయ్య ఆధ్వర్యంలో బిఎస్పీ పార్టీ జండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా హాజరైన బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జీ నర్మదా కిష్టప్ప కు సాంప్రదాయ పద్ధతిలో డప్పులు, బ్యాండు వాయిస్తూ గ్రామ ప్రజలు స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఎస్పీ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిఎస్పీ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. బహుజన రాజ్యాధికారం కోసం బహుజనులందరూ బిఎస్పీ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ నాయకులు పురుషోత్తం, పకిరప్ప, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు



కోడంగల్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం సత్రకుంట తాండలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి వారికి కండువా కప్పి స్వాగతించారు. ఈకార్యక్రమంలో గౌరారం సర్పంచ్ చాంద్ పాషా, మరియు బిఆర్ ఎస్ నాయ కులు పాల్గొన్నారు

## కళాశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో శంకర్ నాయక్

కాటారం, సెప్టెంబర్ 22, మనం న్యూస్: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు కాటారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్పర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను ఎంపీడీవో శంకర్ నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. వంటగది, తరగతి గదులను తనిఖీ చేశారు. అందుతున్న భోజనం నాణ్యమైన దేనా? కాదా? అని ఈ సందర్భంగా విద్యార్థినులను ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. స్కూల్, కళాశాల క్యాంపస్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. నీటి సదుపాయం, శానిటేషన్, టాయిలెట్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, పంచాయితీ కార్యదర్శి ఎండి. షగీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# మైనార్టీల అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణే నెం.1

- మంత్రి

సూర్యాపేట, సెప్టెంబర్ 22. మనం ప్రతినిధి: మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, దేశంలోనే ఎక్కడలేని విధంగా మైనార్టీలకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్‌లో గల చిన్న మజీద్ సమీపంలో ముస్లిం సోదరుల చిరకాల వాంఛఅయిన మైనార్టీ కమ్యూనిటీ హాలుకు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత పాలనలో పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకులాగానే చూసాయే తప్ప వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, స్వాతంత్ర్యం సిద్ధించి ఆరు దశాబ్దాలు దాటిన మైనార్టీల బతుకులు మారలేదని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లీం సోదరుల జీవితాలలో వెలుగులు నిండాయని తెలిపారు. షాదీముభారక్, మైనార్టీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, ఇమాం, మౌలీలకు గౌరవ వేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు0 ఉచిత శిక్షణ లాంటి అనేక కార్యక్రమాలను మైనార్టీల ప్రగతికి మైలురాయిగా నిలుస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. మైనార్టీల కోసం 206 ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేయడం జిరిగిందని, నిరుపేద ముస్లీం విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద ఒక్కో విదాయర్థికి రూ. 20 లక్షలకు పైగా ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట వ్యాపార, వాణిజ్య రంగాలలో ఎంతో మెరుగుపడిందని, మెట్రో నగరాలకు దీటుగా వచ్చే 3 ఏండ్లలో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతానని, ఐటి రంగంలో హైదారాబాద్ తర్వాత సూర్యాపేట అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు తాహేర్ పాషా, గండూరి రాధిక, జహీర్, మైనార్టీ నాయకులు ఘాయాజ్, మౌలానా అత్తర్ సాహెబ్, హఫీజ్, కాలీల్, రియాజ్, సయ్యద్ సలీం, హజీజ్, గౌస్ నజీర్ పాల్గొన్నారు.





**కళ్యాణ లక్ష్మీ చెక్కుల అందజేసిన మంత్రి**

ప్రభుత్వం మహిళ సంక్షేమానికి అధిక ప్రధాన్యత ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని 455 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆడపిల్ల బరువు కాదని, సృష్టికి మూలమని, మహిళలను అన్ని రంగాలలో సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. వారి అభిరుచి మేరకే పథకాలను రూపోందించి పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నమని అన్నారు. గత పాలనలో అభివృద్ధిని ఈ పాలనలో అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఉమ్మడి నల్లగొండలో త్రాగు, సాగునీటి సమస్య, విద్యుత్ గోసలతో రైతులు కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. సూర్యాపేట 243, చివ్వెంల 68, పెన్‌పహాడ్ 100, ఆత్మకూర్ ఎస్ 44 మొత్తం 455 మంది లబ్ధిదారులకు రూ. 96.57 కోట్ల విలువగల చెక్కులను అందజేశారు.

## వెంపటిలో గృహలక్ష్మీ ఆశవాహుల ధర్నా



తుంగతుర్తి, సెప్టెంబర్ 22. మనం న్యూస్: మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గృహలక్ష్మీ పథకం కింద గ్రామంలో 410 మంది ధరఖాస్తు చేసుకోగా 310 మందినే అర్హులుగా తీసుకుని, మిగిలిన వారిని అనర్హులుగా తేల్చడంతో ధరఖాస్తుదారులు స్థానిక సర్పంచ్ నివాసం ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 5 ఎకరాల భూమికి పైన ఉన్న రైతులు, దీంతోపాటుగా పెద్ద భవంతులు కలిగిన రాజకీయ నాయకులకు గృహలక్ష్మీ పథకం కల్పించడం ఏంటాని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పథకం పంపకానికి ముందే నిరసన తెగ తలగడంతో గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.

## గ్రేడ్ 1 అధికారిగా మార్కెట్ కార్యదర్శి



సూర్యాపేట టౌన్, సెప్టెం బర్ 22. మనం న్యూస్: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ఇంచార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఫసియోద్దిన్‌కు గ్రేడ్1 కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తు వికారా బాద్ వ్యవసాయ మార్కెట్‌కు బదిలీ చేసింది.

## గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాదరి




తిరుమలగిరి, సెప్టెంబర్ 22. మనం న్యూస్: పట్టణంలోని మల్లేశ్వరీ థియేటర్ సమీపంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి గజమాల సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను సోమనర్సయ్య శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ పూజ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, తిరుమని యాదగిరి, రాంబాబు, లక్ష్మయ్య, కొమ్మినేని సతీష్,తెడ్డు భాస్కర్, ఆంజనేయులు, శ్రీధర్, కొమ్మినేని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 45 వార్డులో అన్నదానం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 22. మనం న్యూస్: పట్టణంలోని 45వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని నివాసం నందు ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌లు అన్నధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గణనాధుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని, నిమజ్జన వేడుకను పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి విగ్రహ కమిటీ వినాయకుని విగ్రహం వద్ద అన్నధానం కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, శ్రీధర్, కిరణ్, నాగరాజు, లక్ష్మీదుర్గ, అనురాధ, శ్రీకాంత్, భారతి, శిరిష తదితరులు పాల్గొన్నారు.

# సోమన్న కుటుంబానికి ఆర్థిక సాయం



తిరుమలగిరి, సెప్టెంబర్ 22. మనం న్యూస్: మండల పరిధిలోని తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జాటోతు సోమన్న నాయక్(45) శుక్రవారం మృతి చెందాడు. సోమన్న మృతి పట్ల ఆ పార్టీ గ్రామ శాఖ సంతాపం వ్యక్తం చేస్తు మృతుని కుటుంబానికి రూ. 25 వేలను ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ, నర్సయ్య, యాదగిరి, సుదర్శన్, అంజయ్య, ఎర్ర యాదగిరి, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

**రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



జాటోతు సోమన్న నాయక్ శుక్రవారం మృతి చెందటంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి మృతుని దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 5 వేలను ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ఎర్ర శోభ, ఎంపిటిసి ప్రవీణ్, సోమన్న, ఉపేందర్, ఐల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేట అభివృద్ధిని విద్యార్థులకు వివరించిన మంత్రి

సూర్యాపేట, సెప్టెంబర్ 22. మనం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా కేంద్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదారాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సూమారు 200 మంది విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటేడ్ మార్కెట్, ఇతర ప్రాంతాల అభివృద్ధిని గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యాపేట ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌ను రూ. 30 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించడం జరిగిందని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు, మహప్రస్థానం, చూస్తుంటే హైదారాబాద్‌ను చూస్తున్నంటే ఉందని మంత్రికి విద్యార్థులు తెలిపారు. ఎడ్యూకేషన్ టూర్‌లలో భాగంగా పేటను సందర్శించేందుకు వచ్చిన విద్యార్థులకు అభివృద్ధి పనుల నిర్మాణ ప్రత్యేకతను మంత్రి వివరించారు. వెంటిలేటర్‌లు, బ్లోయర్లతో నిమిషానికి 26 సార్లు లోపలి గాలిని ఫిల్టర్‌ను చేసి బయటికి పంపేలా ఎయిర్ వెంటిలేషన్‌ను ఏర్పాటు చేశామని, దీంతో దుకాణాలలో ఎప్పుడు 24, 26 డీగ్రీల ఉష్ణోగ్రత, విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుందని వివరించారు. ఈ మార్కెట్ ద్వారా తామెన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని విద్యార్థులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు సూర్యాపేటలోని వ్యవసాయ మార్కెట్‌లో ఈ నామ్ పద్దతి గురించి ఇక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు మార్కెట్ పరిసర ప్రాంతాలను కలియ తిరిగారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దిన్, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, కళాశాల అధ్యాపకులు నాగార్జునకూమార్, రాజశేఖర్, వాణి, వాసవి, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి, బీసీ, దళితబంధు, డబుల్ బెడ్‌రూాలను అందించాలి



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి, బీసీ,దళిత బంధు, డబుల్ బెడ్‌రూం అందించాలి న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహలక్ష్మి పథకానికి 48752 మంది అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. కాని నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తే 12000వేల వస్తాయి కానీ మిగతా 36752 మంది పరిస్థితి ఏమిటన్నారు. ఇవి కూడా అరుహలకు కాకుండా ఆర్థికంగా ఉన్న వారికి అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అనర్హులకు ఇవ్వడం వలన పేదలు, పేదలుగా మిగిలిపోతున్నారన్నారు. అర్హులైన వారికి మాత్రమే పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పార్టీ నాయకులు పోలెబోయిన పోలెబోయిన పెద్ద లింగయ్య, వాడకల బయన్న, పోలెబోయిన మదుకర్, సోమన్న, వెంకటయ్య, మల్లేష్, అవిలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన జిల్లా శంకర్‌ను సన్మానించిన జడ్పీటీసీ

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా జిల్లా శంకర్ నియమితులైన తర్వాత మొదటి సారిగా అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్‌ను జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, పులిచెర్ల ప్రభాకర్, పులిచెర్ల ప్రభు, బైరబోయిన పెద్దులు, సుంకరి, వెంకన్న, చిత్రాల వీరయ్య, మామిడి రవి, పాల్వాయి లింగమల్లు, రసాల రాములు, ఈదుల అర్వపల్లి, రవీందర్‌నాయక్, శ్రీకాంత్, ఆజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వట్టె జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు పరామర్శ



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 22. మనం న్యూస్: డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ సతిమణి రేణుక, కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. రామ్మూర్తి సతిమణి ఊర గాయత్రి, పోలేబోయినరాధికలు శుక్రవారం పరామర్శించారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22. మనం న్యూస్: పోలీస్‌స్టేషన్‌ల తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం మండల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పోలీస్‌స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి, గౌరవ వందనం పలికారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సంబంధించిన టర్న్‌అవుట్ కిట్, పోలీస్ డైరీని పరిశీలించారు. మండల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలను స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. పిర్యాధు చేసే బాధితులకు న్యాయం జరిగేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ సిస్టం, సిసి కెమెర పనితీరు, సెక్షన్ విధులు, ఎస్‌హెచ్‌ఓ విధులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22. మనం న్యూస్ : ట్రాక్టర్ డీకొని వ్య క్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సింగిరె డ్డి పాలెం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుండెపుకుంట తండాకు చెందిన ట్రాక్టర్ సూర్యాపేట నుండి నేరేడు చర్ల వైపుకు వెళుతున్న సమయంలో బైక్ వస్తున్న మునగాల మండలం నారాయణగుడెంకు చెందిన రూత సైదులు(32)ను అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ బైక్‌ను డీ కొనటంతో అక్కడిక్కడే మృతిచెంది నట్లు తెలిపారు. ఈ సంఘటనపై తల్లి దూత యశోద పిర్యాధు మేర కు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చే స్తున్నట్లు ఎస్సై వెంకన్నగౌడ్ పేర్కొన్నారు.

## ఇండి గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన పేట

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 22. మనం న్యూస్: ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇటుకలు, టైల్స్‌లుగా మార్చి తద్వారా మున్సిపాలిటీలో ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వహిస్తున్న సూర్యాపేట మున్సిపాలిటీకి ఇండిన్ గ్లోబల్ గవర్నెన్సీ సంస్థ గ్లోబల్ ఎక్సిలెన్స్ అవార్డును శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా పంపించినట్లు కమీషనర్ రామాంజుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ. అవార్డు రావడానికి కృషి చేసిన కార్మికులకు, సిబ్బందికి, పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలను అధికారులు ఎందుకు సందర్శించలేదు ?

వెంకటాపురం నూగూరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్: అనాగరిక అడవిబిడ్డల బ్రతుకులను మార్చే ఏజెన్సీ విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా దిక్కులేనిదిగా ఉన్నదని ఆదివాసీ సీనియర్ నాయకులు పూనెం సాయి ఆరోపించారు. మన్యం బిడ్డల జీవితాల్లో విద్యా వెలుగులు నింపాల్సిన ఐటీడీఏ విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నట్టు ఆయన విమర్శించారు. శుక్రవారం సీనియర్ నాయకులు పూనెం సాయి ఏజెన్సీ విద్య పైన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఐటీడీఏ పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయని పేర్కొన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా గిరిజన సమీకత సమగ్ర సంస్థ పరిధిలో పని చేస్తున్న పాఠశాలల ద్వారా ఉన్నత స్థితికి వెళ్లిన ఆదిమ తెగలకు చెందిన విద్యార్థులు ఒక్కరు కూడా లేరంటే అతిశేయోక్తి లేదన్నారు. ఆదిమ తెగల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతున్నాం అని చెప్పి వేల కోట్ల రూపాయలు వెచ్చించినట్టు గణంకాలు చెప్తున్నారని అన్నారు. విద్యా శాఖా అధికారులు సుడిగాలి పర్యటనలు చేస్తే ఏజెన్సీ విద్య దానికదే బాగుపడుతుందా అని డిడి పోశంని ప్రశ్నించారు. ఐటీడీఏ కు కూతవేటు దూరంలో ఉన్న రెండు మండలాల్లో విద్యా వ్యవస్థ ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా తయారు అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యను అడవి బిడ్డలకు అందాలి అంటే ఇంకా లక్షల కోట్లు ఖర్చు చేయాలన్నారు. ఎన్ని దశాబ్దాలు పడుతుందో అధికారులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడాదిన్నర తర్వాత ఈ మండలానికి డిడి పోశం వచ్చారన్నారు. సమస్యల్లో ఉన్న చిరుతపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాలను ఎందుకు సందర్శించ లేదో చెప్పాలన్నారు. ఇప్పటివరకు గిరిజన విద్యకు ఎంత ఖర్చు చేశారో ప్రాజెక్ట్ అధికారి ప్రజలకు చెప్పాలని నిలదీశారు. ఏడు నెలలుగా చిరుతపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుడిని పంపకుండా అడిగిన స్థానిక సర్పంచి పైన కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.ఆదివాసీల పైన తప్పుడు కేసులు పెట్టే విష సంస్కృతి మారాలన్నారు.

# శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలి

- గణేష్ నిమజ్జనం మరియు మిలాదున్ నబి పండుగలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కృషి చేయాలి
- ఇప్పటి వరకు జిల్లాలో ఎటువంటి ఘర్షణలు జరగలేదు
- అన్ని మతాలను సమానంగా గౌరవించుకోవడం జరిగింది : మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): జిల్లాలో నిర్వహించుకోనున్న గణేష్ నిమజ్జనం మరియు మిలాదున్ నబి పండు గలను సర్వ మతాల సమ్మిళితంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గణేష్ నిమజ్జనం మరియు మిలాదున్ నబి పండుగల ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని, 29న మిలాదున్ నబి పండుగలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కృషి చేయాలని మంత్రి కోరారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎటువంటి ఘర్షణలు జరగలేదని, అన్ని మతాలనుసమానంగా గౌరవించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అంగరంగవైభవంగా అద్యాద్మికతకు అద్దంపట్టేలా నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ముస్లిం సోదరులు పాల్గొని షర్బత్, స్వీట్లను పంచారని తెలిపారు. సర్వమతాలను గౌరవించుకున్నపుడే సమున్నత అభివృద్ధి సాధ్యం అన్నారు. ఎక్కడ ఇప్పటివరకు శాంతి భద్రతలకు విఘాతం కలగలేదని, హైదరాబాద్‌లో మిలాదున్ నబీపండుగను పోస్టుపోన్ చేసుకున్నారని, అందుకు వారందరికీ ప్రభుత్వం పక్షాన కృతజ్ఞతాభినందనలను మంత్రి తెలిపారు. తెలంగాణలో శాంతియుత వాతావరణం నెలకొనడంతో అమెరికా వంటి దేశాలలో ఉండే గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు హైదరాబాద్‌కు వస్తున్నాయని అన్నారు.వినాయక నిమజ్జనం నాడు అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, సానిటేషన్ పనుల నిర్వహణ తదితర పనులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ చార్జీలను చెల్లిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా: బి.గోపి మాట్లాడుతూ జిల్లాలో వినాయ నిమజ్జనానికి ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, నిమజ్జనానికి వచ్చే విగ్రహాల ప్రకారం పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. 29న నిర్వహించే మిలాదున్ నభి పండుగకు ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై. సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్న అనిల్, యంపిపిలు శ్రీలత, లక్ష్మయ్యలు ఇతరం ప్రజాప్రతినిధులు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ శ్రీమూర్తి రమేష్



చిగురుమామిడి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మండలంలోని సుందరగిరి గ్రామంలోని నాలుగో వార్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమంను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమూర్తి రమేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఐకమత్యంతో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసిమహాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువకులను, వార్డు ప్రజలను అభినందించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు జీల శ్రీకాంత్ యాదవ్, నాంపల్లి కొమురయ్య, నాంపల్లి ఎల్లయ్య, నాంపెల్లి వెం కటేష్, జీల రమేష్, జీల అనిల్, జీల అఖిల్, నాంపెల్లి సదానందం, నాం పెల్లి సురేష్, బకం రామ్, జీల అజిత్, సాయి పటేల్, గొలుసుల స్వామి, బట్టు సాయి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన గీతా కార్మికులు



చిగురుమామిడి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో'హలో గీతన్నా చలో హైదరాబాద్' ఇందిర పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి గీత కార్మికులు తెలంగాణ కల్లుగీత కార్మిక సంగం కరీంనగర్ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి తిరు పతి గౌడ్ ఆధ్వర్యం లోశుక్రవారం తరలి వెళ్యారు. ఈ మహాధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా పరోక్షంగా కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. మహాధర్నాకు వెళ్ళిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని మల్లేశం గౌడ్ ,తాళ్లపల్లి సంపత్ గౌడ్ బీసీ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర భద్రయ్యగౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, బూరుగు రాజయ్య గౌడ్, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, సుధ గోని రాజు గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, బుర్ర సంపతి బత్తిని సత్తయ్య గౌడ్, బత్తిని రాజయ్య గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కక్కెర్ల రవి గౌడ్, కక్కర్ల సమ్మయ్య, బొమ్మగాని రాజు గౌడ్, బుర్ర చంద్రయ్యగౌడ్ కుక్కేస రవీందర్ గౌడ్, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, ముక్కెర పరశురాం గౌడ్, తదితరులు తరలి వెళ్లారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష




సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 5వేల177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌లకు సంబంధించి 5 వేల177 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్ పెంచాలని సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని, సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థులు అనేక సమస్యలతో సత మతమవుతున్నారని జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు కాలం గడుపుతున్నారన్నారు. జిల్లాలో బాలుర ఎస్టీ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియ మించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పో స్టులను వెంటనే భర్తీ చేయాలనిలేని, మెగా డీఎస్సీ ద్వారా ఖా ళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో నెల కొన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు వేణు, ఆదిత్య, అభిషేక్, సాయిచరణ్, సంతోష్, అరవింద్, భా ను, శ్రీకాంత్, నవీన్, లహరిక, శృతి, సంజన పాల్గొన్నారు.

## పార్టీ అవకాశమిస్తే కరీంనగర్ బరిలో ఉంటా

- కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం
- బిఆర్ఎస్ దోపిడీ పాలన పట్ల ప్రజలు విసిగి ఉన్నారు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే తాను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉండనున్నట్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. తప్పకుండా తనకే టికెట్ కేటాయిస్తారన్న నమ్మకంతో ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితం తెరచిన పుస్తకమని, ప్రజల పక్షాన నికార్సుగా కొట్లాడడం మాత్రమే తెలుసన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన అనుభవం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తన ధ్యేయమని కష్ట కాలంలో పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు. బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ అధికార బలంతో కొంత మంది బకాసురులను తయారుచేశారని, ఆయన అండదండలతో గత పది సంవత్సరాలుగా వారు అందినంత దోచుకున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. గంగుల అవినీతి పాలనకు వంద రోజులలో చరమ గీతం పాడుతామన్నారు. విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డును ఇంటిటికి చేరే విధంగా కార్యాచరణ చేపట్టినటు, గత మూడు నెలలుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ద్వారా దాదాపు ముప్పైవేల ఇండ్లు సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నామన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారని కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అధ్యక్షతన రూపు దిద్దుకుంటుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సి, పదోన్నతులు సరియైన సమయంలో జీతాలు రాకపోవడం అంగన్వాడి,హెల్త్ వర్కర్లు, ఆశావర్కర్లు అన్ని శాఖలలో కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల రెగ్యులరైజ్ వీటన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడం వల్లనే సాధ్యమని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్నసింగ్, పోరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య,పెద్దిగారి తిరుపతి, జీడి రమేష్, చంద్రయ్య గౌడ్, షేక్ శేహెన్ష, మహమ్మద్ భారీ, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మీరాజ్, కీర్తి కుమార్, రాజ్ కుమార్, నదీమ్, ఇమ్రాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఆదుకోవాలి



సినీ హీరో, దర్శకుడు వినయ్ బాబు



చిగురుమామిడి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ చిత్ర పరిశ్రమ కళాకారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ఆంధ్ర హీరోల ఆధిపత్యం నుండి ముందుకు వెళ్లలేక పోతున్నారని హీరో, డైరెక్టర్ వినయ్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం ఇక్కడి చిత్రపరిశ్రమను ఆదుకోవాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వినయ్‌బాబు శుక్రవారం 'మనం'తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ చిత్ర పరిశ్రమ అన్ని హంగులతో అభివృద్ధి జరుగుతుందని ఆశించామని, కానీ ప్రభుత్వం ఆ వైపు దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కళాకారులను ఆంధ్రులు గుర్తించలేదని, అన్ని రంగాల్లో నిష్ణాతులైన ఆర్టిస్టులు ఉన్నా, వారికి తగిన ప్రోత్సాహం లేక వారి కలలు మరుగున పడే ప్రమాదముందన్నారు. తెలంగాణ యాస, భాషను ఆంధ్ర సినీ వర్గం గతంలో వక్రీకరించినా, నేడు తెలంగాణ మాండలిక భాషలో పలు చిత్రాలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. అనేకమంది టెక్నీషియన్లు, సీనియర్, జూనియర్ ఆర్టిస్టులు, మేకప్‌మెన్‌లు, డాన్సర్లు వివిధ విభాగాల్లో పని చేసే వర్కర్లు ఉపాధిని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ చిత్ర పరిశ్రమ అన్ని భాషలకు దీటుగా చిత్రాలను మంచి కథతో నిర్మించి ప్రజాదరణ పొందుతున్నాయని అలాగే అవార్డులు రివార్డులు సొంతం చేసుకుంటున్నాయని వినయ్ బాబు తెలిపారు. ఈ మధ్య కాలంలో తన స్వీయ దర్శకత్వంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన సీతారామపురంలో ఒక ప్రేమ జంట చిత్రం అత్యధిక థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయం అందుకుందన్నారు. చాలా అద్భుతంగా మలిచిన మూవీ ఇప్పుడు ప్రముఖ ఓటిటి, ఆహాలో స్ట్రీమింగ్ అవుతుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమ కథతో ఇంటిల్లిపాది అందరూ కలిసి చూసే ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంగా మలిచిన ఈ చిత్రాన్ని అందరూ తప్పకుండా చూడాలని కోరారు. గత సినీ చరిత్రను తిరగవేసినట్టయితే ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మన తెలంగాణ భాషకి చులకన భావం, చిన్నచూపు మెండుగా ఉన్నాయని, కొన్ని కొన్ని సినిమాలు విలన్ లేదా కామెడీయన్స్ కి డైలాగులు ఇచ్చి కొట్టి పడేసేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన యాస భాషకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందన్నారు. ఇప్పుడు తెలంగాణ సినిమాల ట్రెండ్ నడుస్తుందని, పెద్ద పెద్ద హీ రోలు సైతం తెలంగాణ యాసలోనే సినిమాలు తీస్తున్నారని ఇదొక మంచి శుభ తరుణమని వెల్లడించారు.




ఒకప్పుడు ఆంధ్ర పేరుతో అనేక సినిమాలు వచ్చాయని నేడు తెలంగాణ పేర్లతో సినిమాలు వస్తున్నాయని ఆ కోవలో చిగురుమామిడి మండలంలో ఉన్న సీతారాంపురం పేరుతో సినిమా తీసినట్లు, అలాగే ఓదెల గ్రామం పేరుతో ఓదెల రైల్వే స్టేషన్, భీమదేవరపల్లి పేరుతో భీమదేవరపల్లి బ్రాంచ్, రుద్రంగి గ్రామం పేరుతో రుద్రంగి అను సినిమాలు వచ్చాయని గుర్తు చేశారు. గత 20 ఏళ్లుగా సినిమా ఫీల్డ్‌ను నమ్ముకొని ఉన్న తనకు ప్రభుత్వం నుండి సహకారం, గుర్తింపు కావాలన్నారు. గతంలో ప్రేమంటే మాదే రా చిత్రంలో హీరోగా పరిచయమై సమ్మక సారలమ్మ మహాత్యంలో విలన్‌గా ఎంట్రీ ఇచ్చిన వినయ్‌బాబు, అనంతరం డైరెక్టర్‌గా బాధ్యతలు వహిస్తున్నారు.

## జీఓ నెంబర్ 3ని చట్టం చేయాలి

వెంకటాపురం నూగూరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : బీజీఓ నెంబర్ 3 నీ చట్టం చేయాలంటూ ఈ నెల 25 వ తేదీన వెంకటాపురం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పర్శిక సతీష్ తెలిపారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనేం సాయి పిలుపు మేరకు శుక్రవారం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుటిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసీల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణం పోరాటంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలను కాపాడుతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి కుట్ర చేస్తుంది అని విమర్శించారు. ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో జీఓ నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించి ఉండేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేశామని చెబుతూ కాలాన్ని సాగదీస్తుందని వాపోయారు. ఆదివాసీల పక్షాన మాట్లాడవలసిన ఆదివాసి రాజకీయ నాయకులు వారి వారి పార్టీల ఏజెండా నే మోస్తున్నారు తప్ప ఆదివాసి జాతి మనుగడ గురించి మాట్లాడే రాజకీయ నాయకులు కరువయ్యారన్నారు.ఆదివాసి చట్టాల మీద గౌరవం లేని రాజకీయ పార్టీలు మాకు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కష్ణబాబు, మడప సతీష్, కుర్సం శంకర్, తాటి అశోక్, మజ్జి సువాసిని, తాటి సరస్వతి, బొగ్గుల శాంత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సిరిపురం రాజేష్



మంచిర్యాల, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధిగా మంచిర్యాల పట్టణానికి చెందిన న్యాయవాది సిరిపురం రాజేష్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా తనను కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు ఎఐసిసి సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర స్ట్రాటజీ కమిటీ చైర్మన్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖలకు సిరిపురం రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి, మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు గెలుపుకు తాను అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాల, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): ప్రభుత్వ విప్ మరియు చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రగతిభవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను మర్యా దపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆయనతో పాటు మంచిర్యాలజిల్లా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కేటీఆర్ ను కలిసారు. వీరిద్దరిని మంత్రి కేటీఆర్ సదర పూరకంగా ఆహ్వానించి సంతోషంగా పలకరించారు.

## చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

- వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా



జమ్మికుంటరూరల్, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): చేనేత కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గల వావిలాల ఖాదీ గ్రామోద్యోగు ప్రతిస్థాన్ బండార్‌లో గల చేనేత కార్మికుల కొరకు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఎన్‌సిడి క్యాంప్ నిర్వహించారు, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్థాన్ బండారిలో గల 60 మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్‌సిడి పరీక్షలు నిర్వ హించ డంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద కండ్ల కలక వ్యాధి మీద డ్రై డే మీద అవగాహన క ల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనే త కార్మికులకు మందులు అందజేశారు. అలాగే ప్రతి నెల 24వ తేదీన జరిగే టిబి నిక్షయ్ దివస్ సందర్భంగా టిబి మీద అవగాహన ర్యాలీ చే పట్టారు. ఇప్పటివరకు జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి చేనేత సహకార సంఘం, జమ్మికుంట పట్టణంలోని చేనేత సహకార సంఘంలో వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో వావిలాల గ్రామ సర్పంచ్ జక్కని శ్రీలత సత్యం, ఎంపీటీసీ మర్రి మల్లేశం, ఖాదీ గ్రామోద్యోగు ప్రతిస్థాన్ బండారి మేనేజర్ నాగమల్ల శ్రీనివాస్, ఎన్‌సిడి స్టాఫ్‌నర్స్ స్వప్న ఆరోగ్య శాఖ సిబ్బంది సరస్వతి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమలం జెండా ఎగురడం ఖాయం

తొర్రూర్, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణాలో కమలం జెండా ఎగురడం ఖాయం అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహనరావు ఆశాభావం వ్యక్తంచేశారు. శుక్రవారం మానుకోట జిల్లా కేంద్రంలో చేపట్టిన బూత్ కమిటీల సమ్మేళనంలో పాల్గొనడానికి వెళ్తున్న జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహనరావు, మాజీ ఎంపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు చాడా సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లకు తొర్రూరు గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గరికపాటి మోహనరావు మాట్లాడుతూ కేసిఆర్ పాలన లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని తెలిపారు.రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ కోట్లాది రూపాయలు మంజూరు చేస్తూ తోడ్పాటును అందిస్తూ ఆదుకుంటుంటే కేసీఆర్ కుటుంబం మాత్రం విషం చిమ్ముతూ అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. సొమ్ము కేంద్రానిది, సోకు కేసీఆర్ ది అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు



వివరించి క్షేత్ర స్థాయిలో కష్ట పడి పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల ధశమంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు అలిసేరీ రవిబాబు, బొమ్మనబోయిన కుమార్,పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మనబోయిన సు. దాకర్, నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్



పెద్దవంగర, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): రాష్ట్రంలో శాంతియుతంగా తమకు న్యాయం చేయాలని వివిధ జిల్లాలలో కలెక్టరేట్కు ర్యాలీగా వెళ్లి మెమోరండం ఇవ్వడానికి ప్రయత్నించిన డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) పెద్ద వంగర మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య ఖండించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిని డీఎస్సీ కాకుండా మెగా డీఎస్సీని నిర్వహించాలని 13వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు,జిల్లాల పునర్విభజన తర్వాత రాస్తున్న మొదటి డీఎస్సీ కావడం వివిధ జిల్లాలలో పోస్టుల కంటే ఖాళీ స్థానాలే ఎక్కువగా కనిపించడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని , సామాజిక వర్గాలవారిగా ముఖ్యంగా పురుష అభ్యర్థులకు పోస్టులే లేకపోవడం వలన తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని,ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పోస్టులను పెంచి వారికి న్యాయం చేయాలన్నారు, అభ్యర్థుల వినతి మేరకు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొత్తం ఖాళీలను బహిర్గతం చేసి పూర్తిస్థాయిలో మెగా డీఎస్సీని నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని పెద్ద ఉంగరం మండల శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు,నిజానికి అలా చేసినప్పుడే జిల్లాల విభజనకుఒక అర్థం ఉంటుందని, లేకపోతే నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



పెద్దవంగర, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపం వద్ద శుక్రవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మాట్లాడిన శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు ప్రతిసారి అంబేద్కర్ చౌరస్తాలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకొని అన్న ప్రసాదాలను స్వీకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ మహేందర్, ఆర్ఐ లష్కర్ సిబ్బంది, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు అనపురం ప్రవీణ్, వినోద్, కృపాకర్, అనిల్, స్వామి, వెంకటేష్, శ్యామ్, సతీష్, సురేష్, కర్ణాకర్ రెడ్డి,బంగర్ రెడ్డి, రాజశేఖర్, బాలాజీ, కుమార్, లింగన్న, రాజు,సాయి, వంశీ, వినయ్, అజయ్, దుర్గాప్రసాద్, బీరన్న, ప్రభాకర్ రెడ్డి, ధర్మరపు యాకయ్య పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు అంగన్‌వాడీలు వినతి



దంతాలపల్లి, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. శుక్రవారం తాహాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ శశాంకకు అంగన్వాడి వర్కర్స్ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు అనుమండ్ల రమాదేవి, మంగమ్మ, శాంత, విజయ భాయ్, పంతం వెంకటలక్ష్మి, నర్మదా, రజిత, పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

మరిపెడ, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మైనార్టీలకు ఉచిత కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. రైతులకు రైతుబంధు,రైతు బీమా ,ఉచిత విద్యుత్, గర్భిణీలకు కేసీఆర్ కిట్టు పేదలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాలలో ఎక్కడైనా అమలు చేస్తున్నారని అన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రజలకు పాటుపడే నాయకుడు కేసీఆర్ కు బ్రమరాజ్యం పట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజవత్ శారదా రవీందర్,వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి, మైనార్టీ సంఘ నాయకుడు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఎంపీడీఓ కేలోత్ ధన్సింగ్, తాసిల్దార్ సైదులు,బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ముఖ్యమంత్రికి మనం రుణపడి ఉండాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూరు, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): రాష్ట్రంలో సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీ రాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. తొర్రూరు పట్టణంలో శుక్రవారం బుడగ జంగాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి స్వయంగా బైక్ నడిపి బుడగ జంగాల యువకులను ఉత్తేజపరిచారు. ఎద్దుల బండి పై మంత్రిని ఊరేగించారు. అనంతరం తొర్రూరులోని రామా ఉపేందర్ గార్డెన్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ తొర్రూరులో బుడగ జంగాలకు ఎకరం స్థలంలో సంక్షేమ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన, రెండు కోట్లతో ఆధునిక దోబిఘాట్లకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. తొర్రూరు పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ కు అండగా నిలవండి మీకు నేను ఎల్లప్పుడూ అండదండలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ శశాంక, స్థానిక ప్రజా ప్రతినిధులు రజక బుడగ జంగాల సంఘాల సామాజిక వర్గాల ప్రముఖులు బాధ్యులు ప్రజలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఆధార్‌తోనే ఎరువులు అందజేయాలి

- జిల్లా కలెక్టర్ కె. శశాంక

తొర్రూర్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. శశాంక తొర్రూరు పట్టణం లోని ఎరువుల, పురుగు మందుల దుకాణలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణ శివారులోని అన్నదాత ఆగ్రోస్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలను రైతులకు అందజేస్తున్న పద్ధతులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిల్లు లేకుండా రైతులకు ఎరువులు కాని పురుగు మందులు కాని అమ్మరాదని తెలిపారు. అదేవిధంగా రైతులు ఆధార్ విధిగా తీసుకుని వచ్చిన వాళ్ళకే మందులు ఇవ్వాలని తెలిపారు. దుకాణంలో మందుల వివరాలను నోటీసు బోర్డు పై ఉంచాలని అన్నారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా ఎరువులు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని సంబంధిత డీలర్లకు షాప్ యజమానులకు తగు సూచన సలహాలను చేస్తూ ఆధార్ తోనే రైతులకు ఎరువులను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, తొర్రుర్ వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ మరియు రైతులు పాల్గొన్నారు.



# ముదిరాజులకు చేప పిల్లల పంపిణీ



పెద్దవంగర, సెప్టెంబర్ 22, (మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ పాల్గొని పంపిణీ చేశారు, పెద్దవంగర, గంట్లకుంట్ల, ఉప్పరగూడెం, చిన్నవంగర, కోరిపల్లి, అవుతాపురం, పోచంపల్లి, వడ్డేకొత్తపల్లి, బొమ్మకల్లు గ్రామాలలోని చెరువులలో ఆరు లక్షల 18 వేల చేప పిల్లలను ముదిరాజులకు పంపించారు, రాష్ట్రంలో మత్స్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు, ఈ కార్యక్రమంలో పెద్దవంగర సొసైటీ మాజీ అధ్యక్షులు ముత్యాల పూర్ణచందర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి దుంపల వెంకటరాములు, పెద్దవంగర మండల అధ్యక్షులు కనుకుంట్ల నరేష్, వివిధ గ్రామాల మత్స్యకార సొసైటీ అధ్యక్షులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

- రాజకీయాల్లో కక్షసాధింపు చర్యలు ఉండకూడదు
- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

బీర్కూర్, సెప్టెంబర్ 22 : కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ మండలంలోని సాంబాపూర్, భైరాపూర్ గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ పై ఆయన హాట్ కామెంట్స్ చేశారు. రాజకీయాలలో కక్ష సాధింపు చర్యలు ఉండకూడదు.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అరెస్ట్ అప్రజాస్వామికం అన్నారు. ఒక నాయకున్ని ఎందుకు అరెస్ట్ చేశారో కూడా తెలపకపోవడం బాధాకరం అని తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి రాజకీయం సరైంది కాదు.. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదు.. చంద్రబాబు అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. కాగా సాంబాపూర్ గ్రామ ప్రజలు వచ్చే ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధిని చూసిన ప్రజలు మరోసారి కేసీఆర్ ను గెలిపించేందుకు చూస్తున్నారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## అక్టోబర్ 8న ఐజెయు మండల మహాసభ



గార్ల, సెప్టెంబర్ 22(మనం న్యూస్):అక్టోబర్ 8న జరుగు టీయూ డబ్ల్యూ జె (ఐజెయు) గార్ల మండల మహాసభ విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్ పిలుపునిచ్చారు. గార్ల మంగపతిరావు భవనంలో శుక్రవారం జరిగిన ఐజెయూ మండల మహాసభ సన్నాహక సమావేశంలో బుడాన్ మాట్లాడుతూ గ్రామీణ విలేకరుల సంక్షేమాన్ని కాంక్షించి రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించన పథకాలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై పోరాటానికి సంఘాలకు అతీతంగా విలేఖరులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 8న జరిగే మహా సభకు మండల విలేఖరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తోడేటి ,రాము మండల సభ్యులు తాళ్ళూరి కొండల్ రావు, నేలం శ్రీనివాస్, రూపన్ శంకర్, మాదా శ్రీకాంత్, కూనమల్ల కృష్ణ కుమార్, దువ్వా సతీష్, రవిశంకర్, పిడుగు సురేందర్, మహ్మద్ జాన్ ఖాన్, ఈశ్వర లింగం, వజ్రం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలి

- మహబూబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



దంతాలపల్లి, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): మండలంలోని ఓటర్ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరలోనే ఉన్నదున అధికారులు ఓటర్ నమోదుకు వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి చేర్పులు, మార్పులను సమర్థవంతంగా చేపట్టాలని,ఎన్నికల ఫారాలను పరిశీలించాలని అన్నారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు, యువత నూతన ఓటు కోసం చాలా మంది ధరకాస్తూ చేసుకున్నట్లు తేఅజేశారు,కార్యక్రమంలో ఆర్డిఓ నరసింగారావు, తాహాసిల్దార్ తెల్ల శ్రీనివాసరావు, ఆర్ఐ నజీమోద్దీన్ పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

తొర్రూర్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): పారిశుధ్య కార్మికుల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న ఎంపీపీ ఎస్ స్కూల్ మార్కెట్ దగ్గర 25 వ తారీకు మున్సిపాలిటీ కార్యాలయంలో అన్ని రకాల కార్మికులందరికీ లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికునికి 50 రకాల పరీక్షలకు మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికుల కృషితోనే తొర్రూరు పట్టణం సుందరంగా ఉందన్నారు కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం సామాగ్రిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నామని కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ క్యాంపు తో పాటు సూచనలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికుల భీమా విషయంలో సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు మున్సిపాలిటీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో తొర్రూర్ పట్టణాన్ని మరి సుందరంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తొర్రూర్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తొర్రూరు గౌడ సంఘం సర్పంచ్ జలగం స్వామి గౌడ్ లు కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన కల్లుగీత కార్మికుల మహాధర్నా కార్యక్రమానికి తొర్రూర్ గీత కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం సేఫ్టీమోకులను అందించాలన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వం లక్ష రుణమాఫీ అందించాలన్నారు. అదేవిధంగ వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలతో పాటు రూ.5 వేలు పింఛన్ అందించాలని, ప్రమాద భీమతోపాటు ఎక్స్‌గ్రేషియా పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమితో పాటు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల యాదగిరి, చీకటి శంకర్, నరసయ్య, బండి శంకరయ్య, యాకయ్య, పెదగాని రవి, పెద్ది సతీష్, వెంకట సోములు, సంపత్, కమల్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన



ఖమ్మం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్) : నగరం ప్రతి డివిజన్లో సువిశాలమైన అత్యధునిక టెక్నాలిజీతో విడిఎప్ రోడ్ల నిర్మాణం చేసి ప్రదాన రహదారులకు అనుసంధానం చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మంత్రి 52 వ డివిజన్ ఎన్.ఎస్.టి రోడ వద్ద ఎస్డిఎప్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సి.సి డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరచి సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కోట్ల నిధులను మంజూరు చేయించి రహదారులు, జంక్షన్లు, పార్కులు వాక్వేలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, కార్పొరేటరు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

- ఐటీడీఏ పీవో



భద్రాచలం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు పునాది నుంచే విద్యావ్యవస్థ పటిష్ట పరచడానికి అనేక రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దానిని సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అర్థమయ్యే రీతిలో అక్షరాలు గుర్తించే విధంగా చూడాలని ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం నాడు భద్రాచలంలోని రాజుపేట కాలనీలో జిపిఎస్ స్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి పిల్లవాడితో బోర్డుపై గణిత, చతుర్విధ ప్రక్రియలు,ఇంగ్లీష్,తెలుగు,చదివించడం బోర్డు మీద రాయించడం చేయించి,పిల్లలు ప్రతి అంశంలో చురుకుగా ఉండడంతో ఉపాధ్యాయులను ఆయన అభినందించి ఇప్పటినుండి ప్రతి పిల్లలు ఇదేవిధంగా అన్ని అంశాలను కులంకషంగా అర్థం చేసుకొని రానున్న తరగతులలో మంచి ప్రావీణ్యత సాధించేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు.గ్రీన్ బోర్డును పెయింటింగ్ మంచిగా వేయించాలని సంబంధిత హెచ్ఎంకు తన సొంతంగా 500 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, రాజుపేట ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం బాసియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నీళ్లు అందివ్వాలి

- సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన



భద్రాచలం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్ ): భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ,ఎల్బీజీ నగర్, ఆదర్శనగర్ కాలనీలకు గ్రామ పంచాయతీ నీళ్లు వెంటనే అంది ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించి గ్రామపంచాయతీ ఈవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రామ పంచాయతీ మోటర్లు చెడిపోవడంతో నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిషన్ భగీరథ నీళ్లు అరకొరగా వచ్చినా సరిపోవడం లేదని అన్నారు. ప్రధానంగా జగదీష్ కాలనీ, ఎల్బీజీ నగర్, ఆదర్శనగర్ కాలనీలో పేద ప్రజలు నివాసం ఉంటున్నారని, సొంత మోటార్లు లేకపోవడంతో గ్రామపంచాయతీ నీళ్లే ఆధారమని ఆ నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం మోటార్లు రిపేరు చేయించి ప్రజలకు నీళ్లు అందించాలని, కాలనీలో సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సిపిఎం నాయకులు కే.సత్య, సౌభాగ్యం, అనంతలక్ష్మి, కృష్ణవేణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ పేటలో ఫ్రైడే-డ్రైడే

ఏన్కూరు, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామపంచాయతీలోని ఇందిరా నగర్ కాలనీ అంబేద్కర్ నగర్ కాలనీల్లో శుక్రవారం ఫ్రైడే–ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ళను, పరిసరాలను పరిశీలించి పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. నీటి తొట్లలోని నిల్వ నీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు తొలగించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని, తద్వారా విష జ్వరాలబారిన పడతారని దీని దృష్టిలో ఉంచుకొని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, ఎంపీడీవో వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శి శివ, ఆరోగ్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఇళ్లస్థలాలకు పట్టాలు పంపిణీ

- గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, సెప్టెంబరు 22, (మనం బ్యూరో): ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు వారి ఆధీనంలో ఉన్న ఇంటి స్థలాన్ని వారికేపూర్తి హక్కులు కల్పించి నిశ్చింతగా జీవంచేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కె.చంద్రశేఖర్రావు ఆలోచన చేసి ప్రభుత్వ ఉత్వర్వునెం.58 పథకం క్రింద పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి కూడా ఇళ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రంలో 398 మంది లబ్ధిదారులకు జి.ఓ.58 పట్టాలు, గృహలక్ష్మి పథకం కింద 230 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్వర్వులు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్






తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నాం, ఎప్పుడు స్వాధీనపర్చుకుంటారో అనే ఆందోళనలో ఉన్న అర్హులైన వారందరికి పట్టాలు ఇచ్చి సర్వహక్కు పత్రాలు ఇచ్చి వారికి భరోసా కల్పించినట్లు తెలిపారు. 2014 నుండి 2020 వరకు ఉంటున్న వారి నివాస ధృవ పత్రాల ఆధారంగా మీ సేవ ద్వారా దరఖాస్తు సమర్పించిన అర్హులందరికి క్షేత్రపరీశీలన చేసి పారదర్శకంగా మొదటి విడతగా 3,253 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పేదవారికి స్వంత ఇల్లు ఉండాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సంకల్పంతో పట్టణంలో ఇప్పటికే 2 వేల మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు నియోజకవర్గానికి 3 వేల మంది చొప్పున జిల్లాలో 15 వేల 5 వందల మంది లబ్ధిదారులకు మూడు విడతలుగా బేస్మెంట్, స్లాబ్ లెవల్, నిర్మాణం పూర్తి దశలలో ఒక లక్ష రూపాయల చొప్పున మూడు లక్షలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పేద ప్రజలు స్వంత నివాసం ఏర్పాటు చేసుకోవాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఏదో ఒక నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్న వారు వేల సంఖ్యలో భయం భయంగా జీవించే వారని, అట్టి వారి స్థితిగతులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి హక్కు కల్పించాలనే సంకల్పంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రవర్యులు ప్రభుత్వ ఉత్వర్వునెం.58 క్రింద రెగ్యులరైజ్ చేయలని ఆదేశించడం జరిగిందని, మొదట్లో 2016 వరకు ఉన్న వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు అయిన పిదప జిల్లా మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్కుమార్ గారి చొరవతో 2020 వరకు ఆదీనంలో ఉన్న వారికి సైతం పథకం క్రింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. రెండవ విడతలో 15 వేల దరఖాస్తులు రావడం జరిగిందని, ప్రతి లబ్ధిదారుని వద్దకు వెల్లి విచారణ చేసి లబ్ధిదారుల చేత దరఖాస్తు చేయించి వారికి పట్టా వచ్చేలా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు కలెక్టరేట్ సిబ్బంది అందరూ విశేషకృషి చేయడం వల్ల పారదర్శకంగా ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తొడ్పాటు నందించిన వారందరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోనే హైద్రాబాదు తరువాత రెండవ స్థానంలో ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పట్టాలు అందించడం జరిగిందన్నారు. దీనితో పాటు ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించలనే సంకల్పంతో రూపకల్పన చేసిన పథకం గృహలక్ష్మి క్రింద 230 మంది లబ్ధిదారులకు రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు మంజూరు ఉత్తర్వులు అందించారన్నారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని మూడు విడతలుగా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లునీరజ, సుడా చైర్మన్బచ్చు విజయ్కుమార్, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, ఆర్.డి.ఓ గణేష్, తహశీల్దారు స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పోరేటర్లు పాల్గొన్నారు.

## కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- కెసిఆర్‌ను గద్దె దించడమే లక్ష్యంగా పని చేయాలి
- టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పిలుపు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్) : తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అరవై ఏళ్ల తెలంగాణ పోరాటంలో ఎంతోమంది త్యాగధనులు అమరులయ్యారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఇచ్చారన్నారు. దురదృష్టవశాత్తు గత తొమ్మిదిన్నర ఏళ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ తన వ్యక్తిగత స్వార్థం, కుటుంబం కోసం తెలంగాణా ప్రజలను నిత్యం మోసం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన విజయభేరీ సభలో కెసిఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజా శ్రేయస్సు కోరి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేదలకు నాటి ఇందిరమ్మ ఇళ్ళు తప్ప కెసిఆర్ పాలనలో నేటి వరకు వరగబెట్టిందేమీ లేదన్నారు. తెలంగాణ సాధన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల కుటుంబాలను సైతం అవమానపరిచారని మండిపడ్డారు. తెలంగాణ అధికారంలోకి వస్తే వారందరికీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. భార్య భర్తకు చేయూత పథకం కింద పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు చేస్తామనే గ్యారెంటీ కార్డులను గడపగడపకు పంపిణీ చేస్తున్నామన్నారు. గత కొంతకాలంగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వారికే రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ చెప్పారన్నారు. అవకాశాలు దక్కని వారికి కూడా తగిన గుర్తింపుని ఇస్తారన్నారు. అధిష్టానం ఆదేశానుసారం ఎటువంటి అరమరికలు లేకుండా ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపుకు ఆత్మవిశ్వాసంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబంలాంటిదన్నారు. ఆ కుటుంబంలోకి మంచి మనసుతో ఎవరు వచ్చినా సాధారణంగా ఆహ్వానించి గౌరవిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పోటీలో ఉండేందుకు అధిష్టానం పరిశీలనలో తన పేరు ఉన్నట్లు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. నాడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించిన విషయాలను అధిష్టానం



మర్చిపోలేదన్నారు. ఏది ఏమైనా 120 ఏళ్లల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అనేక ఆటుపోటులను ఎదుర్కొని పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఆచరణ సాధ్యమైన ఆరు పథకాలను చేపట్టినట్లు తెలిపారు. తన మాయమాటలతో ప్రజలను నిత్యం మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికల్లో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని రాయగూడెం, అప్పలనరసింహాపురం, బుద్ధారం గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరు గ్యారెంటీ కార్డులపై ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజని, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, పాలేరు నియోజకవర్గ బిసి సెల్ నాయకులు జెర్రిపోతల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భుక్య చిన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి నారాయణరావు, నేలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్ కందిమల్ల హరి, పాలడుగు అప్పారావు, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు సూరిపల్లి రవి, రాజేశ్వరపురం ఉప సర్పంచ్ చిట్యాల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మామిడి సుభద్ర, పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ పగడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి నాగరాజు, యాతాకల శ్రీనాథ్, గట్టిగుండ్ల విజయ్, ధనావతు సంతోష్, ధనావతు హరీష్, ధీర వత ఉపేందర్, బానోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

- సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

పాల్వంచ, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని, పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. పట్టణ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన పలు మండపాలను శుక్రవారం సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కునంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.



పోలీసు, రెవిన్యూ శాఖల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలకు హాజరైన కూనంనేని నీ కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, కోరే కృష్ణ, జకరయ్య, రాకేష్, ఎండి పాషా, కిట్టు, నాగయ్య, రవి, వీరయ్య, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కమిటీలకు కందాల దీప్తి ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): పాలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి 1200 వినాయక ఉత్సవ విగ్రహాలకి విగ్రహానికి 10 వేల చొప్పున ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ కుమార్తె దీప్తి తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామాలలో పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి, అజ్మీర తండా, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, తాళ్ళచెరువు, తిమ్మక్కపేట, ఎర్రగడ్డ, కొక్కిరేణి తదితర గ్రామాలలో ప్రతి విగ్రహానికి పదివేల రూపాయలు శుక్రవారం పది వేల చొప్పున అందచేశారు. ఈ కార్యక్రమం



లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, తిరుమలాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, కందాల స్టాలిన్ రెడి, మండల ఉపాధ్యక్షుడు ఆర్మీ రవి, మల్లయ్య, నరేష్, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలను గడపగడపకూ ప్రచారం చేస్తున్న 'తాటి'





అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పూల మాలవేసి కాంగ్రెస్ పార్టీ అభయహస్తం గ్యారెంటీ కార్డును గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డును అమలు చేస్తామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ మాటల్లో ఆరు హామీలు ప్రకటించటం జరిగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే ఆ హామీలు కూడా నెరవేర్చుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోత్ భీముడు, వెంకటేశ్వరరావు, దోసపాటి రామారావు, బూరుగుపల్లి కృష్ణ, చెరుకూరి రవి, పెద్దరూపు నాగరాజు, చెల్లా రమేష్, ప్రభాకర్ రావు, రమణయ్య,కుంజ శ్రీనివాసు,నాగుల మీరా, సుభాని తదితరులు పాల్గొన్నారు.


## మహా అన్నదానం ప్రారంభించిన మల్లు నందిని



మధిర, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): మధిర మండలం ఆత్కూర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడుకు సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమాన్ని మాజీ ఏఎంసీ చైర్మన్ రంగా హనుమంతరావుతో కలిసి నందిని విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్తా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, దెందుకూరు సర్పంచ్ కోట విజయశాంతి, సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ, మధిర కౌన్సిలర్ కోన దని కుమార్, మధిర మాజీ జెడ్పిటిసి నాగభూషణం, మధిర మండల కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం, బీసీ సెల్ ప్రెసిడెంట్ చిలువేరు బుచ్చిరామయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వరరెడ్డి, మీనగు రాములమ్మ, మీనుగు వెంకటేశ్వర్లు, మీనుగు చైతన్య అంకె వేలాద్రి ఖమ్మం పార్టీ రవికుమార్ కంచిపోగు లాజర్, కంభంపాటి నాగయ్య, మీనుగ సత్యం, బిట్రా ఉద్దండయ్య, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మీనుగువేలాద్రి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ నాయక్, మాగం ప్రసాద్, తోట సాయి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వేముల

బాల్కొండ, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పర్యటించి, సుమారు 10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు చిన్నా,పెద్దా తేడా లేకుండా పెద్ద ఎత్తున తరలి వచ్చి డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో, మంగళ హారతులతో స్వాగతం పలికి, తిలకం దిద్ది శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పెద్ద దిక్కు కేసిఆర్ అని పేర్కొన్నారు. కేసిఆర్ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంబురం నెలకొందని, 60 ఏళ్ల గోసను తీర్చి, తెలంగాణ ముఖం తెరువు చేసింది కేసిఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రైతు బంధు, రైతు భీమా,24 గంటల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి,కేసిఆర్ కిట్,ఆసరా పెన్షన్లు, కుల వృత్తులకు ప్రోత్సాహంతో రైతులు,పేదలు,కుల వృత్తుల మొహాల్లో చిరునవ్వు పూయించిన ఘనత కేసిఆర్‌దేనని కొనియాడారు. కేసిఆర్ కంటే ముందు 10ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు అమలవుతోన్న సంక్షేమ పథకాలు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరిట ప్రజలను మభ్య పెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే అమలు కానీ హామీలను తెలంగాణలో ఏ విధంగా అమలు చేస్తారని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పెట్టిన గోసలు..బీజేపీ చేసిన మోసాలు రైతులు ఎన్నటికీ మర్చిపోరన్నారు. కోడి గుడ్డు మీద ఈకలు పీకే కాంగ్రెస్,బీజేపీ నాయకుల మోసపు మాటల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. ఓట్లు డబ్బాల పడ్డాక మొహం చాటేసే బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మొద్దన్నారు. కేసిఆర్ ఆశీర్వాదంతో బాల్కొండ నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశానని,ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. 40 ఇండ్లు ఉన్న సోమ రాగిడి తండాకు 1.50 కోట్లతో రోడ్డు, 30 ఇండ్లు ఉక్లానాయక్ తండాకు 1.30 కోట్ల రూపాయలతో బి.టి రోడ్డు వేయడం కేసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యం అయ్యిందని అన్నారు. ప్రతి గ్రామంలో కోటి రూపాయల నిధులకు తగ్గకుండా సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించామని వెల్లడించారు. కోనసముందర్ గ్రామంలో 69 కోట్లతో,నర్సాపూర్ గ్రామంలో 34 కోట్లతో, ఇనాయత్ నగర్ గ్రామంలో 14 కోట్లతో, అమీర్ నగర్ గ్రామంలో 33 కోట్లతో చేసిన అభివృద్ధి పనులను మంత్రి ప్రజలకు వివరించారు. పలువురు ఇచ్చిన వినతులు పట్ల సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తానని,ఆయా గ్రామాల్లో ప్రజలు తన దృష్టికి తెచ్చిన అభివృద్ధి చేసుకోవాల్సిన పనులపై చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, కోటపాటి నర్సింహనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ఆర్మూర్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏనుగు దయానంద్ రెడ్డి వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారు.ఈ ప్లాంట్ శుక్రవారం రోజున సర్పంచ్ నీరడి రాజేశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా దాత ఏనుగు దయానంద్ రెడ్డికి, వాటర్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో సహకరించిన గజ్జెల నాగేశ్వరరావు, గజ్జెల శ్రీనివాస్‌లకి పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహణ్ గౌడ్, చిన్నరాములు, పోషన్న, రాజు, సహదేవ్, ఆనంద్, పెద్ద మల్లయ్య, అంబటి గంగారాం, ఉపాధ్యాయులు ఆనంద్, గడి చిన్నయ్య, శ్రీనివాస్, సుభాష్, సాయన్న, చిన్నయ్య, జయశ్రీ, రాజేందర్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం కొరకు బియ్యం వితరణ



బోధన్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సౌజన్యంతో బోధన్ పట్టణంలోని 100 గణేష్ మండపాల వద్ద అన్నదానం కొరకు 50 క్వింటాళ్ల బియ్యాన్ని ఎమ్మెల్యే సతీమణి అయేషా ట్రస్ట్ ఛైర్మన్ అయేషా ఫాతిమా గణేష్ మండపాల నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్,ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ ధూప్ సింగ్, తోకల గంగారెడ్డి, నక్కలింగా రెడ్డి, స్వామి, దాస్, మధు పాల్గొన్నారు.

## రామాలయం గణేషునికి ఎమ్మెల్యే షకీలు విరాళం



బోధన్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): గణేష్ నవరాత్రుల సందర్భంగా శక్కర్ నగర్ శ్రీరామాలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ 21వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు నగదు మొత్తాన్ని శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ ధూప్ సింగ్, బిఆర్ఎస్ నాయకులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మేడపాటి



బోధన్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ సభ్యులు మల్లెపూల సాయి రెండేళ్ల కుమారుడు ఇటీవల మరణించగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ప్రకాష్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి వాసు, జిల్లకర్ర ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిచ్‌పల్లిలో ఆయుష్మాన్ భవ ఆరోగ్య మేళా

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి ఆరోగ్య కేంద్రంలో మెగా ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ మేళాను ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని డిచ్‌పల్లి మరియు ఇందల్వాయి మండలాలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ కూడాఈ శిబిరంలో పాల్గొని ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టర్ సందీప్ పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సృజన్ జనరల్ మెడిసిన్, డాక్టర్ పవన్ జనరల్ సర్జన్, డాక్టర్ రేఖ శ్రీ వైద్య నిపుణులు, డాక్టర్ ప్రమోద్ కుమార్ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ ఉమామహేశ్వరి కంటి వైద్య నిపుణురాలు, డాక్టర్ రవితేజ మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ రాఘవేందర్ ఆర్థో వైద్య నిపుణులు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సుశాంత్, డాక్టర్ సంతోష్ క్యాంప్ ఆఫీసర్ పాల్గొని వివిధ వ్యాధి గ్రస్తులకు రోగ నిర్ధారణ చేసి చికిత్స అందించారు.ఈ చికిత్స శిబిరంలో మొత్తం సుమారు 349 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ విశాల, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ వైశంకర్, ప్రకాష్ గోపి మరియు మండలంలోని వివిధ ఆరోగ్య ఉప కేంద్రాల నుండి ఎమ్మెల్యే హెచ్ పీలు ఆశాలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## బోధన్‌లో కొలిక్కిరాని బోగస్ ఓట్ల వ్యవహారం

- కలెక్టర్‌కు మెమోరండం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు



బోధన్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బోధన్ నియోజకవర్గంలో బోగస్ ఓట్ల అంశం హాట్ టాపిక్ మారి రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. బోధన్ పట్టణంలో మహారాష్ట్రకు చెందిన వ్యక్తుల బోగస్ ఓట్లు నమోదవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలోనే గుర్తించి పలు మార్లు డివిజన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలోనే శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజక వర్గ నాయకులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి శుక్రవారం మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక బూత్‌లో ఉన్న ఓటర్లకు సమానంగా ఇప్పుడు కొత్తగా అప్లికేషన్లు వస్తున్నాయని, ఇందులో ఒకే ఫోన్ నెంబర్ పై వందల అప్లికేషన్లు రావడం తాము గుర్తించామన్నారు. ఆ ఫోన్ నెంబర్లు మహారాష్ట్రకు సంబంధించిన వ్యక్తులవన్నారు. విషయ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వెంటనే కలెక్టర్, సంబంధిత అధికారులు దొంగ ఓట్లను నమోదు చేయాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు నివేదించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దొంగ ఓట్ల నమోదుపై విచారించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, బోధన్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాషా, రెంజల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొబిన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడం అభినందనీయం

- జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్

నిజామాబాద్, సెప్టెంబర్ 22. (మనం న్యూస్): విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మకతను వెలికితీయడానికి ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ అందిస్తోన్న ప్రోత్సహం అభినందనీయమని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సభ్యులు దాసరి రంజిత్ తదితర సభ్యులు పిల్లలలో ధైర్యాన్ని పెంపొందించడంతోపాటు మానసిక బలాన్ని పెంపొందించడం, శ్రద్ధను, నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తు, ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులలో నిగూఢమైన శక్తిని వెలికి తీయడంలో నూతన ఉత్సాహాన్ని, ప్రేరణ, కలిగించడంలో, విద్యార్థులలో ఉత్తేజాన్ని, ఆనందాన్ని పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారని వారి కృషి అభినందనీయం అన్నారు. బాలికల కళాశాల ప్రిన్సిపల్ నుసరత్ జహాన్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. బాలికల కళాశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సభ్యులు దాసరి రంజిత్, అనీష్, సుధాకర్, నరహరిలు మాట్లాడుతూ విద్యార్థినిల్లో సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ, నైపుణ్య పెంపుదల, తల్లిదండ్రులు, అధ్యాపకుల పైన గౌరవము, సమాజంలో విలువలు, అవాంఛనీయ సంఘటనలు ఎలా ఎదుర్కోవాలి, సమాజంలో ఎలా జీవించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తిని పెంపొందించుకునే విధంగా వారి యొక్క జీవనశైలిని మార్చుకునేందుకు మంచి భవిష్యత్తును నిర్మించుకునేందుకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## లక్ష్య సాధనకై విద్యార్థులు ముందుకు సాగాలి

- తొగుట ఎస్ఐ లింగం

తొగుట, సెప్టెంబర్ 22, మనం న్యూస్: విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదివి విజయం సాధించాలని తొగుట ఎస్ఐ లింగం, గజ్వేల్ షీ టీమ్ బృందం సూచించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై తొగుటలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు శుక్రవారం గజ్వేల్ షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈస ందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు కలిసిమెలిసి ఉండాలని, సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకోవద్దని, మాన వ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులమంటూ ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాంటి కాల్స్ విషయాలు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడూ షీ టీమ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మీ నాక్షి, తొగుట ఏఎస్ఐ రాంరెడ్డి, గజ్వేల్ షీ టీమ్ బృందం, ఏఎస్ఐ శ్రీరా ములు, కాని స్టేబుళ్లు రామచంద్రారెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య పాల్గొన్నారు.



## పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్వర్యంలో రైతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి, జనగామ మార్కెట్లలో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా 15 నుండి నెల రోజుల వరకు వస్తున్నాయని, తమను ఇబ్బందులకుగురి చేస్తున్నారన్నారు. పట్టుగూళ్లు అమ్మిన రోజే రైతులకు మార్కెట్‌లో డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై అధికారులు సానుకూలంగా స్పందంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు పిఎస్ యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి, సహాయ కార్యదర్శి దేవయ్య, కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, తులసిరామ్, బొగ్గుల నర్సింలు, శ్రీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ధన్యజీవి బల్ల సాయికుమార్

- చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరం
- సాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



భద్రాచలం, సెప్టెంబర్ 21. ( మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ అందరి తో మమేకమై జీవించడం కొందరికే సాధ్యమని, అలాంటి ధన్యజీవి బల్ల సాయికుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష అన్నారు. సాయి సంస్మరణ సభ గురువారం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి అకోజ్ సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాష మాట్లాడుతూ చిన్న వయసులోనే సాయి మన నుండి దూరం కావడం బాధాకరమని. కానీ పుట్టిన వారు మరణించక తప్పదని చెప్పారు. సాయి లాంటి సంఘజీవి మరణించినప్పటికీ చిరకాలం ప్రజల గుండెల్లో చిరంజీవిగా మిగిలిపోతారని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే కమ్యూనిస్టు భావాజాలానికి ఆకర్షితుడైన సాయి విద్యార్థి దశ నుండి పోరాటాల్లో పాలుపంచుకున్నారని చెప్పారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు ఏఐవైఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజన సమస్యల పరిష్కారం దిశగా అనేక పోరాటాలు రూపొందించారని చెప్పారు. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన యువజనులను ఏకం చేసి ముందుకు నడిపించారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శిగా, డివిజన్ కార్యదర్శిగా కార్మిక రంగ సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ విధానాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారని తెలిపారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం సాయి సాగించిన పోరాటం చిరస్మరణీయమని గుర్తు చేశారు. తమ ఇంట్లో ఓ సభ్యుడిగా ఉండేవాడని సాయి మరణ వార్త తెలుసుకున్న మా కుటుంబమంతా బోరున వెలిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి కుటుంబానికి సిపిఐ అండదండగా ఉంటుందని భరోసా కల్పించారు. సాయికుమార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు ఎస్వీఎస్ నాయుడు, నరాటి ప్రసాద్, మువ్వా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ మొదటి వారంలో గ్రూప్-4 ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22 : తెలంగాణలో 1,540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టుల భర్తీకి సీబీఆర్టీ విధానంలో మే 8, 9, 21, 22 తేదీల్లో రాత పరీక్ష నిర్వహించి ఫలితాలను టీఎస్‌పీఎస్సీ సెప్టెంబర్ 20 విడుదల చేసింది. అయితే.. ఇప్పుడు గ్రూప్-4 ఫలితాలు కూడా త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు మొదలైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) జూలై 1న నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షల ఫలితాలను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అక్టోబర్ మొదటి వారంలో ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఫలితాలను ప్రకటించే ముందు, కమిషన్ తుది కీని విడుదల చేస్తుంది. పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ కీని కమిషన్ ఇప్పటికే విడుదల చేసింది. అలాగే, ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4 మధ్య అభ్యంతరాలను ఆహ్వానించింది. ప్రాథమిక కీకి సంబంధించిన అభ్యంతరాలు సమీక్ష కోసం నిపుణుల కమిటీకి పంపబడ్డాయి. వారి డిక్లరేషన్ తర్వాత, తుది కీ విడుదల చేయబడుతుంది. కీలక ప్రకటన అనంతరం గ్రూప్ 4 ఫలితాలను కమిషన్ విడుదల చేస్తుందని ఆయా వర్గాలు తెలిపాయి. గ్రూప్ 4 సర్వీసుల కోసం, వివిధ ప్రభుత్వ శాఖల్లో 8180 ఖాళీల కోసం కమిషన్ ప్రకటన చేసింది. దాదాపు 9.51 లక్షల మంది రిక్రూట్‌మెంట్‌పై తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ నమోదు చేసుకున్నారు. అయితే, గ్రూప్ 4 పరీక్షకు నమో దైన వారిలో కేవలం 7,62,872 మంది అభ్యర్థులు మాత్రమే హాజర య్యారు. ప్రైమరీ కీకి సంబంధించిన అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత పరీక్ష రాసేవారు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫలితాలు విడుదలయ్యే వరకు, విద్యార్థులు తమ షీట్లను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో యాక్సెస్ చేసుకో వచ్చని సంబంధిత విభాగాలు తెలిపాయి.

# ఇది సాధారణ చట్టం కాదు..






(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయంతో చిత్తశుద్ధి కరవైంది. అయితే బిజెపి ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేసింది. ఈ క్రమంలోనే గత దశాబ్ద కాలంలో మహిళలు బలమైన శక్తిగా ఎదిగారు. అందుకే గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతులను చించేసిన పార్టీలే ఇప్పుడు మద్దతు ఇవ్వాల్సి వచ్చింది' అని బీహార్కు చెందిన ఆర్జెడి, యుపిలకి చెందిన సమాజ్వాది పార్టీలాంటి కొన్ని ప్రాంతీయ పార్టీలనుద్దేశించి పరోక్షంగా ప్రధాని మోడీ అన్నారు.ఈ బిల్లుకు 'నారీ శక్తివందన్' పేరు పెట్టడాన్నితప్పుబట్టిన పార్లమెంటులోని కొంత మంది ప్రతిపక్ష ఎంపిలను ప్రధాని దుయ్యబడుతూ, ఈ దేశంలోని మహిళలకు వందనం సమర్పించడం, వారి గౌరవాన్ని ఇనుమడింపజేయడం చేయకూడదా? అని ప్రశ్నించారు. పూర్తి మెజారిటీ ఉన్న బలమైన, స్థిరమైన, నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం వల్లనే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. మహిళల భద్రత, గౌరవం, సంక్షేమం కోసం గత పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టినట్లు ఆయన ప్రకటించారు. కొన్ని నిర్ణయాలకు దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉంటుందని, మహిళా రిజర్వేషన్ బిల్లు అలాంటి వాటిలో ఒకటని ప్రధాని అంటూ, ఈ బిల్లు మహిళల్లో కొత్త విశ్వాసాన్ని పాదుకొల్పి, భారత దేశం ముందుకు సాగడానికి అవసరమైన శక్తిని రెట్టింపు చేస్తుందని అన్నారు. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో కొత్త చరిత్ర లిఖించబడిందన్నారు. 'అలాంటి అవకాశాన్ని ప్రజలు ఈ ప్రభుత్వానికి ఇవ్వడం మా అదృష్టం' అని ఆయన అంటూ.. రాబోయే తరాలు దీనిపై చర్చించుకుంటాయన్నారు.'
కుటుంబంనుంచి పంచాయత్ దాకా, ఆర్థిక రంగం మొదలుకొని విద్యారంగం, పారిశ్రామిక రంగం దాకా ప్రతి రంగంలోను మన మహిళా సోదరీమణులు కనీవినీ ఎరుగని రీతిలో అసాధారణమైన రీతిలో రాణిస్తున్నారు. చంద్రుడి పైకి భారత్ను తీసుకెళ్లడంలో మహిళలు గణనీయమైన పాత్ర పోషించారు. స్టార్టప్లు, స్వయం సహాయక బృందాలు, సామాజిక ప్రచారం.. ఇలా దేశంలోని ప్రతి రంగంలోను మహిళల భాగస్వామ్యం బలోపేతమవుతోంది' అని మోడీ అన్నారు. గత ప్రభుత్వాలు బుజ్జగింపు రాజకీయాలు మాత్రమే చేశాయని, అయితే ట్రిపుల్ తలాఖ్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్ల ఆమోదం లాంటి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మహిళ సాధికారత కోసం కృషి చేసింది మోడీ మాత్రమేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీతో పాటుగా బిజెపికి చెందినపలువురు మహిళా ఎంపిలు పాల్గొన్నారు.



## మహా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి

- ఎన్సీపీలో రగులుతున్న వివాదం..
- శరద్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి
- స్పీకర్ను కోరిన అజిత్ మద్దతుదారులు

ముంబై, సెప్టెంబర్ 22 : మహారాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తాజాగా ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గీయులు అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. పార్టీ సీనియర్ నేత అజిత్ పవార్ నేతృత్వంలో పార్టీ చీలిన విషయం తెలిసిందే. రెండు వర్గాలుగా విడిపోయిన ఎన్సీపీ.. అసలైన పార్టీ తమదేనంటూ ప్రకటనలు చేసుకుంటున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇరు వర్గాలూ అసెంబ్లీ స్పీకర్కు ఫిర్యాదులు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అజిత్ వర్గంలోని 41మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ శరద్ నేతృత్వంలోని వర్గం స్పీకర్ను కోరింది. తాజాగా శరద్ వర్గంలోని ఎమ్మెల్యేలపై డిప్యూటీ సీఎం నేతృత్వంలోని ఎన్సీపీ చీలిక వర్గం ఫిర్యాదు చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందులో జయంత్ పాటిల్, జితేంద్ర అవధ్, రోహిత్ పవార్, రాజేశ్ తోప్, అనిల్ దేశ్ముఖ్, సందీప్ కే.శిర్సాగర్, మాన్సింగ్ నాయక్, ప్రజాక్తా టన్పూర్, రవీంద్ర భుసరా, బాలాసాహెబ్ పాటిల్ ఉన్నారు. కాగా, ఇరు వర్గాలు పార్టీలో ఎలాంటి చీలికలు లేవని ప్రకటించిన విషయం తెలిసిందే. పార్టీ జాతీయ నాయకుడిగా అజిత్ పవార్ను ఆయన వర్గం ఎన్నుకోవడంపై ఇరు వర్గాల నాయకులు అక్టోబర్ 6న ప్రత్యక్షంగా హాజరుకావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. జూలైలో పార్టీని చీల్చిన అజిత్ పవార్.. షిండే నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో కలిసిన విషయం తెలిసిందే. వెంటనే ఆయన రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు.

## ఉదయనిధికి సుప్రీం షాక్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్కు సుప్రీంకోర్టు షాకిచ్చింది. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు చేరింది. ఉదయనిధి స్టాలిన్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన కోర్టు.. తమిళనాడు ప్రభుత్వం, ఉదయనిధికి నోటీసులు జారీ చేసింది. ఇటీవల తమిళనాడు లో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు.. భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు ఉన్నారు. ఇక ఉదయనిధిపై పలు రాష్ట్రాల్లో పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన కోర్టు.. ఉదయనిధితోపాటు తమిళ నాడు ప్రభుత్వం, సీబీఐ, తమిళనాడు పోలీసులు సహా 14 మందికి నోటీసులు జారీ చేసింది.

## 2026 తర్వాతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు

- మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 : మాతత్వం చేతిలో బాధ్యత ఉన్నప్పుడే దాని బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. నారీ శక్తి వందన్ చట్టం (మహిళా రిజర్వేషన్ బిల్లు) పార్లమెంటు, లోక్సభ, రాజ్యసభ ఉభయ సభలలో ఆమోదించబడింది. బుధవారం (సెప్టెంబర్ 20) లోక్సభలో మద్దతుగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా రెండు ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, రాజ్యసభలో మొత్తం 214 మంది సభ్యులు బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. ఈ బిల్లు ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే దానిపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీనిపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తాజాగా శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో తెలిపారు.. 2026 తర్వాత అమలులోకి రావచ్చని కేంద్ర మంత్రి అభిప్రాయ పడ్డారు. కొత్త పార్లమెంటు భవనంలో 'నారీ శక్తి బంధన్ చట్టం' ప్రవేశపెట్టినందుకు బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, లోక్సభ, రాజ్యసభ సభ్యులందరికీ ప్రధాన్ కతజ్ఞతలు తెలిపారు. భారత నాగరికతలో మహిళలకు రక్షణ, ప్రత్యేక హక్కులు, సాధికారత సుదీర్ఘ సంప్రదాయం ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా ప్రాతినిధ్యాన్ని కాపాడుకోవడం, మహిళలకు రాజకీయ హక్కు, బాధ్యత కల్పించడం చాలా రోజులుగా సమాజం ముందు ఉందన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. గత మూడు దశాబ్దాలుగా భారత పార్లమెంటు దీనిపై చర్చిస్తోంది. గణేష్ పూజ శుభ సందర్భంగా.. 128వ రాజ్యాంగ సవరణ బిల్లు, మహిళా సాధికారత కోసం మొదటి బిల్లు, కొత్త పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీ నేతత్వంలో నిన్న రాజ్యసభలో ఆమోదించబడింది. ఇది ఇప్పటికే లోక్సభలో ఆమోదం పొందింది. ఇది దేశంలో మహిళా నాయకత్వ అభివృద్ధికి కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించింది. భారతదేశంలో, లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు ప్రాతినిధ్యంలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ నిర్ణయంపై ప్రధాని నేతత్వంలోని ప్రతిపాదనను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించడం సంతోషించదగ్గ విషయం అన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే, మన భారతదేశం మహిళల పట్ల పూర్తి భిన్నమైన దక్పథాన్ని కలిగి ఉంది. స్త్రీలు సమాజంలో అంతర్భాగం. తల్లి అంటే చాలా విశాలమైనది. ఆ తల్లిని గౌరవించేందుకే మోదీజీ ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. దేశంలో మహిళా సాధికారత, అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సంక్షేమ పథకం మాత్రమే కాదు, ప్రసూతి పింఛను పరిమితిని పెంచారు. 33 శాతం మంది మహిళలకు పారామిలటరీ దళాల్లో ఉద్యోగాలు ఇస్తున్నారు. అంతేకాకుండా సైన్యంలో మహిళలు నాయకత్వం వహించిందన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. చంద్రయాన్-3 ప్రచారం విజయవంతం కావడం వెనుక మహిళల పాత్ర ఎంతో ఉంది. ఇది భారతీయ సంప్రదాయం. దీన్ని గుర్తించడానికి సాహసోపేతమైన నిర్ణయం అవసరం, దీనిని మోదీజీ ప్రదర్శించారు. ఈ చొరవను అమలు చేయడంలో దేశం ఏకగ్రీవంగా ఉంది. మన దేశ ప్రజాస్వామ్యానికి మరియు గత 75 సంవత్సరాల ప్రజాస్వామ్య దేశానికి గొప్ప విజయం. దేశం అమత్ పండుగను జరుపుకుంటున్నప్పుడు, దేశ మాతభూమికి ఇంతకంటే గొప్ప బహుమతి మరొకటి ఉండదు. ఇది భారత మాతమూర్తుల బిల్లు. ఆ ఘనత తల్లులదే. తల్లి ఏదైనా చేసినప్పుడు, ఆమె దానిని సమతుల్యం చేసి అందరికి అందిస్తుంది. భారతదేశంలో మహిళా నాయకత్వం ఎప్పటి నుంచో ఉంది. నేడు దేశ ఆర్థిక మంత్రి మహిళ, దేశంలో మహిళా నాయకత్వం రాజకీయంగా, సామాజికంగా చాలా ప్రభావవంతమైన స్థాయిలో ఉంది. ఈరోజు వేడుకగా జరుపుకోవాల్సిన సందర్భం అని కేంద్రమంత్రి తెలిపారు.

## పార్లమెంట్‌లో ఉగ్రవాద వ్యాఖ్యలు..

- బీజేపీ ఎంపీకి లోక్సభ స్పీకర్ వార్నింగ్..
- బీఎస్పీ ఎంపీపై కామెంట్స్..
- పార్టీ ఎంపీకి బీజేపీ షోకాజ్ నోటీస్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ఎంపీ డానిష్ అలీపై లోక్సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయనను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. లోక్సభ స్పీకర్ ఓం బిర్లా సైతం రమేశ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. బీజేపీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గురువారం చంద్రయాన్-3 విజయంపై చర్చ సందర్భంగా బిధూరీ బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలను ఆ తర్వాత రికార్డుల నుంచి తొలగించారు. బిధూరీ వ్యాఖ్యల పట్ల విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. డానిష్ అలీ గురించి బిధూరీ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం ఇంతకుముందెన్నడూ వినలేదు. పార్లమెంట్ కొత్త భవనం ఇలాంటి మాటలతో ప్రారంభం కావడం బాధాకరం. బిధూరీ వ్యాఖ్యలు బీజేపీ ఉద్దేశాన్ని తెలియజేస్తోంది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి'' అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఓబీసీలను, ముస్లింలను అవమానించడం బీజేపీ సంస్కృతిలో భాగమని తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ముస్లిం ఎంపీ పట్ల బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీ చేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా దేశంలోని గొప్ప పార్లమెంటరీ సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నారన్నారు. ప్రధాని ఆదేశానుసారమే పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీపై బీజేపీ సభ్యుడు అసభ్య పదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతకరమని పేర్కొన్నారు.

### స్పీకర్ సీరియస్.. పార్టీ షోకాజ్ నోటీసులు

ఎంపీ వ్యాఖ్యల పట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు అధికార వర్గాల తెలిపాయి. ఈ వ్యాఖ్యల పట్ల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ విచారం వ్యక్తంచేశారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజీ కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ లోక్సభ స్పీకర్కు డానిష్ అలీ లేఖ రాశారు. అభ్యంతరక పదజాలాన్ని వినియోగించడం పట్ల బీజేపీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మరోవైపు రమేశ్ బధూరీ మాట్లాడుతున్న సమయంలో పక్కనే ఉన్న బీజేపీ నేత హర్ష వర్ధన్.. నవ్వుతూ కనిపించడం విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రమేశ్ ఏం మాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్ చేశారు.

## మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయొచ్చు..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బిల్లును ప్రభుత్వం అమలు చేయాల్సి వస్తే ఇప్పుడే చేయాలన్నారు. దీనికి డీలిమిటేషన్ ఎందుకని ప్రశ్నించారు. నేటి నుంచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయవచ్చని తెలిపారు. మహిళా రిజర్వేషన్ మంచిదే అయినప్పటికీ.. అందులో రెండు లోపాలున్నాయని తెలిపారు. ముందుగా రిజర్వేషన్ అమలు చేయడానికి ముందు జనగణన, డీలిమిటేషన్ చేయవలసి ఉంటుందని కేంద్రం తెలపగా.. అవసరం లేదని అన్నారు. ఈ రెండు పనులు చేయడానికి చాలా సంవత్సరాలు పడుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అప్పటికి అది అమలవుతుందో లేదో అనేది ఎవరికీ తెలియదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం మళ్లింపుకు పాల్పడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓబీసీ జనాభా లెక్కల నుంచి మ ళ్లింపు జరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని కార్య దర్శులు, క్యాబినెట్ కార్యదర్శుల కులాల వర్గం గురించి ఆ యన ప్రస్తావించారు. ఓబీసీల కోసం ఇన్ని పనులు చేస్తుంటే 90 మందిలో కేవలం ముగ్గురే ఓబీసీ కేటగిరీకి చెందిన వారు ఉండటం ఏంటన్నారు. దేశ బడ్జెట్లో ఐదు శాతాన్ని ఓబీసీ అధికారులు నియంత్రిస్తున్నారని తెలిపారు. ఓబీసీల గురించి ప్రధాని ప్రతిరోజూ మాట్లాడుతున్నారని.. వారి కోసం ప్రధాని ఏం చేశారని ప్రశ్నించారు. నిర్ణయాదికారుల్లో ఐదు శాతం మందికి మాత్రమే ఎందుకు స్థానం కల్పించారని ప్రశ్నించారు. దేశంలో ఓబీసీ జనాభా ఐదు శాతం మాత్రమేనా.. దేశం లో ఓబీసీలు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటానని రా హుల్ అన్నారు. 2010లో యూపీ ఏ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రకారం ఓబీసీ కోటా కల్పించనందుకు చింతిస్తున్నారా అని రాహుల్ను మీడియా ప్రశ్నించగా.. దీనికి ఆయన అంగీ కరిస్తూ.. 100శాతం పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నానన్నారు. అది అప్పుడే జరగాల్సిందని తెలిపారు. కానీ తాము దానిని కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు.

## పొత్తు కుదిరింది..

కర్ణాటక, సెప్టెంబర్ 22 : కర్ణాటకకు చెందిన జనతా దళ్ సెక్యూలర్ (జేడీఎస్).. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో అధికారికంగా చేరింది. బీజేపీ అగ్ర నేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ అనంతరం జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి ఎన్డీయేలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ తాజా పరిణామంతో కర్ణాటకలో బీజేపీ, జేడీఎస్ మధ్య పొత్తు పొడుపులపై గత కొన్నాళ్లుగా వస్తోన్న వార్తలకు ముగింపు పలికినట్లయింది. కాగా, కర్ణాటకలో ఈ రెండు పార్టీల మధ్య సీట్ల కేటాయింపులకు సంబంధించిన వివరాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. రెండు పార్టీల పొత్తు ప్రకటనకు ముందు జరిగిన కీలక భేటీలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా పాల్గొన్నారు. ఈ చేరికతో ప్రధాని నరేంద్ర మోదీ విజన్ మరింత బలోపేతమవుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. అమిత్ షా సమక్షంలో కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నేత హెచ్డీ కుమారస్వామి సమావేశమయ్యారని నడ్డా ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఎన్డీయేతో కలిసి జేడీఎస్ పనిచేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. జేడీఎస్ను హృదయపూర్వకంగా తమ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు నడ్డా పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఎన్డీయేను, ప్రధాని నరేంద్ర మోదీ 'న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా' విజన్ను మరింత బలోపేతం చేస్తుందని ఆయన ట్వీట్ చేశారు. అభివృద్ధి చెందిన భారత్పై మోదీజీకి ఉన్న నమ్మకం ఉంచి జేడీ(ఎస్) ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను భావిస్తున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇటీవలే జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసిన జేడీఎస్.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని గతంలో చెప్పింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం యడియూరప్ప లోక్సభ ఎన్నికల్లో జేడీఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. జేడీఎస్కు మాండ్యతో పాటు మరో మూడు లోక్సభ సీట్లు ఇస్తామని కూడా ఆయన ఆ సందర్భంలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఇరు పార్టీల మధ్య పొత్తు తథ్యమేనని పలురకాల ఊహాగానాలు కూడా వ్యక్తమయ్యాయి. ఎట్టకేలకు ఆ వార్తలను నిజం చేస్తూ ఇరు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి.

## భారత్-కెనడాల మధ్య ఉద్రిక్తతలు..

న్యూఢిల్లీ/టొరంటో, సెప్టెంబర్ 22 : భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన టికెట్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ ప్రణాళికల్లో మార్పులు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ట్రావెల్ ఏజెన్సీలు అభిప్రాయపడుతున్నాయి. గతంలో కంటే ప్రస్తుతం భారత్-కెనడాల మధ్య విమాన టికెట్ ధరలు 25 శాతం మేర పెరిగాయని తెలిపాయి. గురువారం భారత్కు వచ్చే కెనడా పౌరులకు వీసాల జారీని కేంద్రం తాత్కాలికంగా నిలిపివేయడంతో ఢిల్లీ నుంచి టొరంటో విమాన టికెట్ బుకింగ్స్కు చివరి నిమిషంలో డిమాండ్ పెరిగిందని వెల్లడించాయి. భారత్-కెనడాల మధ్య ఎయిర్ ఇండియా, ఎయిర్ కెనడాలు విమాన సర్వీసులను నిర్వహిస్తున్నాయి. వారానికి 48 విమానాలు ఇరు దేశాల మధ్య రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతిరోజు ఢిల్లీ-టొరంటో, ఢిల్లీ -వాంకోవర్ మధ్య ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను నిర్వహిస్తోంది. ఇక ఎయిర్ కెనడా ఢిల్లీ -టొరంటో మధ్య ప్రతి రోజూ విమాన సర్వీసులను నడుపుతోంది. దాంతోపాటు వారంలో మూడు విమాన సర్వీసులను ఢిల్లీ-మాంట్రియల్ మధ్య నిర్వహిస్తోంది. అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ మార్కెట్లో భారత్-కెనడా వాటా 1.2 శాతం కాగా, కెనడా విమాన రవాణాలో భారత్ నాలుగో అతిపెద్ద దేశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య 6,78,614 మంది ప్రయాణించారు. తాజాగా ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ-టొరంటో విమాన టికెట్ ధరల గురించి విచారించే వారి సంఖ్య పెరిగిందని ట్రావెల్ ఏజెన్సీలు తెలిపాయి.




# వన్డేల్లో నంబర్ 1 ర్యాంకుకు టీమిండియా

భారత జట్టు మళ్లీ వన్డేల్లో నంబర్ 1 ర్యాంక్ దక్కించుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అద్భుత విజయం సాధించిన టీమిండియా 116 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకుంది. 115 పాయింట్లు ఉన్న పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ఈమ్యాచ్లో చివరిదాకా పోరాడి ఓడిన ఆసీస్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మొహాలీ స్టేడియంలో ఉత్కంఠ పోరులో రాహుల్ సేన కంగారూలను 5 వికెట్ల తేడాతోచిత్తు చేసింది. దాంతో, ఈ స్టేడియంలో ఆసీస్‌పై 13 ఏళ్ల తర్వాత తొలిసారి గెలుపొందింది. ఆస్ట్రేలియా నిర్ధేశించిన 277 ఛేదనలో ఓపెనర్లు శుభ్మన్ గిల్(74 63 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సు), రుతురాజ్ గైక్వాడ్(71 77 బంతుల్లో 10 ఫోర్లు) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత కెప్టెన్ రాహుల్(56 నాటౌట్), ఆసీస్‌పై వరుసగా మూడుసార్లు గోల్డెన్ డక్ అయిన సూర్యకుమార్ యాదవ్(50) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలుపు వాకిట నిలిపారు. ఈ విజయంతో భారత్ మూడు వన్డేల సిరీస్లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.



మొహాలీ: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ(5/51) ఐదు వికెట్లతో దుమ్ము రేపాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 276 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డేవిడ్ వార్నర్(53 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. జోష్ ఇంగ్లీస్(45), స్టీవ్ స్మిత్(41), మార్నస్ లబుషేన్(39) పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ ఐదు వికెట్ల తోడుగా.. జస్ప్రీత్ బుమ్రా, రవీచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. మహమ్మద్ షమీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే మిచెల్ మార్ష్(4) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్‌తో కలిసి డేవిడ్ వార్నర్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. క్రీజులో సెట్ అయ్యేందుకు సమయం

## రఫ్ఫాడించిన షమీ..

తీసుకోవడంతో ఆసీస్.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 42 పరుగులే చేసింది. పవర్ ప్లే అనంతరం ధాటిగా ఆడిన వార్నర్ 49 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 94 పరుగులతో క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జడేజా విడదీసాడు. డేవిడ్ వార్నర్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ కొద్ది సేపటికే హాఫ్ సెంచరీకి చేరువైన స్మిత్ను షమీ క్లీన్ బౌల్ చేశాడు. ఈ పరిస్థితుల్లో మార్నస్ లబుషే, కామెరూన్ గ్రీన్(31) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే అశ్విన్ తెలివైన బంతితో లబుషేన్ను స్టంపౌట్ చేయగా.. సూర్యకుమార్ యాదవ్ సూపర్ ఫీల్డింగ్‌కు కామెరూన్ గ్రీన్ రనౌట్గా వెనుదిరిగాడు. అనంతరం జోష్ ఇంగ్లీస్, మార్కస్ స్టొయినీస్ కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ జోడీని షమీ విడదీసాడు. మార్కస్ స్టొయినీస్(29)ను క్లీన్ బౌల్ చేయగా.. జోష్ ఇంగ్లీస్(45)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. చివర్లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో ఆసీస్ 276 పరుగులు చేయగలిగింది.



## జవాన్-2లో విజయ్!.. ప్రియమణి ఏమన్నారంటే?

అట్లీ దర్శకత్వంలో షారుక్ ఖాన్ హీరోగా నటించిన తాజా బ్లాక్ బస్టర్ 'జవాన్'. ఇందులో నటి ప్రియమణి ఓ కీలక పాత్రలో కనిపించారు. ఈ చిత్రం విడుదల ముందు నుంచే వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ఆమె ఆసక్తికర విషయాలను వెల్లడిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో సీక్వెల్ గురించి మాట్లాడారు. అందులో విజయ్ ఉండే అవకాశం ఉందా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. ''జవాన్' సినిమా ప్రకటన రాగానే అందులో కోలీవుడ్ హీరో విజయ్ ఉన్నారనే వార్త వైరల్‌గా మారింది. నేను ఆ వార్త నిజమనుకున్నాను. అట్లీ దగ్గరకు వెళ్లి విజయ్‌తో నాకు ఓ సన్నివేశాన్ని రాయండి అని అడిగాను. అవకాశం ఉంటే అతడి భార్య పాత్ర నాకు ఇవ్వండి అని చెప్పాను. దానికి అట్లీ కూడా సరే అన్నారు. 'అలాంటి పాత్ర ఉండేలా ప్రయత్నిద్దాం' అని అన్నారు. కానీ, వెంటనే నవ్వుతూ ఆ టాపిక్‌ను మార్చేశారు. ఆ నవ్వు వెనుక అర్థం ఎవరికీ తెలీదు'' అని అన్నారు. ఇక 'జవాన్ 2' గురించి చెబుతూ..'ఒకవేళ దీని సీక్వెల్ వస్తే అందులో విజయ్ ఉన్నారో.. లేదో అధికారికంగా చెప్పే వరకు తెలియదు' అని ప్రియమణి వివరించారు. అలాగే 'జవాన్'లో తన పాత్ర గురించి మాట్లాడిన ప్రియమణి..''కొవిడ్ సమయంలో అట్లీ జూమ్ మీటింగ్‌లో నాకు ఈ కథను వివరించారు. నాకు చాలా నచ్చింది. కొత్తగా ఉందని.. చేస్తానని చెప్పాను. ఈ తరహా పాత్రలు దక్షిణాదిలో నేను ఇప్పటి వరకూ చేయలేదు. ఇక షారుక్ నటన చూస్తూ పెరిగాను. ఆయనతో నటించడం ఓ సవాలుగా అనిపించింది. నా పాత్రకు నేను వంద శాతం న్యాయం చేయాలని భావించాను. ఈ సినిమా ఇంత పెద్ద విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందుతుందని అనుకోలేదు. ఇంత గొప్ప సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది'' అని తెలిపారు.

మనం సినిమా
manamcinema






## ఆస్కార్ రేసులో దసరా, బలగం.!

అనితర సాధ్యం అనుకున్న ఆస్కార్ను ఆర్ఆర్ఆర్ గెలిచి తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డు వరించింది. ఆస్కార్ రాకతో తెలుగు ప్రేక్షకుల సంతోషం అంతా ఇంతా కాదు. ఇక ఈ సినిమా ఇచ్చిన ఊపుతో పలువురు దర్శక నిర్మాతలు తమ సినిమాలను ఆస్కార్ రేంజ్లో ప్లాన్ చేస్తున్నారు. ఇక వచ్చే ఏడాది జరిగే ఆస్కార్ కోసం ఇప్పటి నుంచే సినిమాల ఎంపిక కోసం కసరత్తులు చేస్తున్నారు. ఇక ఇప్పటి వరకు 22 సినిమాలు అధికారిక ఎంట్రీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్. ఆ 22 సినిమాల్లో రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అవే బలగం, దసరా సినిమాలు. ఇక వీటితో పాటుగా ది కేరళ స్టోరీ, గదర్-2, రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని, జ్విగాటో, దీ స్టోరీ టెల్లర్ వంటి పలు సినిమాలు ఎంట్రీకి వెళ్లాయి. ప్రముఖ ఫిల్మ్ మేకర్ గిరీష్ కాసరవల్లి నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ చెన్నై వేదికగా ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను వీక్షిస్తోంది. బలగం, జ్విగాటో, విడుదలై-1 సినిమాల్లో ఒకటి ఆస్కార్ ఎంట్రీ సాధించే చాన్సులు అధికంగా ఉన్నాయని సమాచారం. మరి ఈ సారి ఆస్కార్స్కు భారత్ నుంచి ఏ సినిమాను పంపుతారో చూడాలి. ఇక ఈ మధ్యనే జవాన్ దర్శకుడు అట్లీ.. ఓ సందర్భంలో ఆస్కార్‌కు జవాన్ సినిమా కూడా నామినేషన్‌కు పంపే ఆలోచినలో ఉన్నామని చెప్పి ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయ్యాడు. కమర్షియల్ సినిమాను అకాడమీ అవార్డులకు పంపి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నెటి జెన్లు గట్టిగానే ట్రోల్స్ చేశారు. ఇక రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని సినిమా కూడా ఏ విధంగా ఆలోచించి ఆస్కార్ ఎంట్రీకు రెడీ చేశారని పలువురు నెటీజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

## నితిన్ తమ్ముడులో ఈ బబ్లీ బ్యూటీ?



టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. వాటిలో ఒకటి డైరెక్టర్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న తమ్ముడు. వకీల్ సాబ్ చిత్రంతో ఈ డైరెక్టర్‌కు సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. కథానాయికగా కాక మరో కీలక పాత్రలో వర్షా బొల్లమ్మ కీలక పాత్రలో నటిస్తుందని తాజా సమాచారం. ఆమె పాత్ర గురించి మేకర్స్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాంతార చిత్రంతో గుర్తింపు పొందిన సప్తమి గౌడ ఈ చిత్ర కథానాయికగా ఎంపికైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.